నాలుగు పేజీలు వి. పి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైద్రాబాద్ 18-3-55 శుక్రవారం

గోలకొండ పత్రిక
సంవత్సరం చందా వి.పి. రు. 25—0—0
ఆరుమాసముల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925 రిజిస్టర్డ్ నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 62

100712

నేపాల్ రాజు త్రిభువన్ అంత్యక్రియలు

ఖాట్మండు, మార్చి 17

త్రిభువన్ రాజు దహనక్రియలు పశుపతినాథ దేవాలయం వద్ద భాగమతీ నదీతీరాన నిన్న సాయంత్రం జరిగాయి. ఈ సాయంత్రం ఇక్కడకుచేరిన నేపాల్ రాజకుటుంబాన్ని ముండితులు, శ్వేతవస్త్రధారులు సుమారు 20మంది బ్రాహ్మణులు రెండున్నరమైళ్ళుమోసి స్మశానంచేర్చారు. ఇండియా, బ్రిటన్, ఫ్రాన్స్, స్విట్జర్లండ్ అమెరికాదేశాల ప్రత్యేక ప్రతినిధుల సమక్షంలో పూర్తి మిలటరీ గౌరవాలతో త్రిభువన్ రాజు అంత్యక్రియలు నేడు జరిగాయి. (యు. పి. ఐ.)

పాత మంత్రివర్గమే అధికారానికి రావాలని ప్రజల వాంఛితం

కమ్యూనిస్టులు పద్ధతి మార్చజూస్తున్నారని ముఖ్యమంత్రి పునఃప్రకటన

తెలిసిన రహస్యసమాచారం బయటపెట్టబడదనీ, కమ్యూనిస్టులే తమ ప్రవర్తన సరిదిద్దుకోవాలనీ వివరణ

హయిద్రాబాదు, మార్చి 17

కమ్యూనిస్టులు ప్రజాస్వామ్య పార్లమెంటరీ పద్ధతిని మానివేసి వేరేమార్గం త్రొక్కడలుస్తున్నట్లు తనకు రహస్యంగా రిపోర్టులుచేరాయని ముఖ్యమంత్రి రామకృష్ణ రావుగారు అసెంబ్లీలో నేడు తిరిగి ప్రకటించారు.

తన ఈ పునః ప్రకటన తనకందిన రహస్య వార్తలనుబట్టి అవసరమైందనీ ఆవార్తలాధారంగా నేతానీవిషయాన్ని చేయు కాదు, రేపు కాదు ఎప్పుడైనా సరే ప్రకటించడానికి సంసిద్ధుడనేనని ముఖ్యమంత్రి అన్నారు. ఆరోపణలను బహిరంగంగా విచారించాలన్న నేడు దేశపాండే కోరిన విషయాన్ని ఖండిస్తూ ఈ రహస్య సమాచారాన్ని ప్రభుత్వం బయట పెట్టడం జరుగదనీ కమ్యూనిస్టులే తమప్రవర్తనద్వారా ఆరోపణలు సత్యాలుకావని ఋజువుచేసుకోవలసిన ఉంటుందనీ ఆయనప్రకటించారు. తన ఆరోపణను ఉపసంహరించుకోవలసిన అవసరమేమీ లేదనికూడా ఆయన నేడన్నారు.

ఖమ్మంవద్ద దౌర్జన్యాలను గురించిన కేసులు ప్రస్తుతంకోర్టుముందున్నందున తానింకేమీ వివరించదలచలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఎన్నికల్లో గుండాయిజం జరిపితే కమ్యూనిస్టులనుగాని, కాంగ్రెస్‌నుగాని మరేపార్టీనిగాని ప్రభుత్వం సహించజాలదని రామకృష్ణరావుగారన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుతవిధానాభిప్రాయాలను గురించి నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కావించిన పునఃప్రకటనపై దేశపాండే మాట్లాడుతూ బహిరంగ విచారణ జరిపించాలన్న తనకోర్కెనే తిరిగి వెల్లడించారు.

సాంఘికసేవాశాఖ గ్రాంట్లు

నేడు అసెంబ్లీలో సాంఘికసేవాశాఖ, హరిజన సంక్షేమం, షెడ్యూల్డు తరగతుల ట్రస్టునిధి, రాజకీయ పెన్షన్లు మున్నగువాటి పద్దులు రు 8904700 లు ఆమోదింపబడ్డాయి. మొత్తం 18 కోతతీర్మానాలు తేలడ్డాయికూడా.

హరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం సక్రమంగా పనిచేయడంలేదనీ, తగు ప్రచారం జరుగుటలేదనీ, హరిజనుల వృత్తులైన చర్మకారవృత్తి, చెప్పులు కుట్టే వృత్తికి ప్రభుత్వం సబ్సిడీలివ్వాలనీ, కోయలకు వ్యవసాయోపకరణాలివ్వాలనీ కోయప్రాంతాల్లో రాకపోకలపౌకర్యాలు కల్పించాలనీ ప్రతిపక్షసభ్యులు తమతమ ప్రసంగాల్లో కోరారు. శ్రీ వి. డి. దేశపాండే, ఉప్పల్ మాల్యాల్, కమలాదేవి, నిర్లేకర్, గణపతిరావు ఝాగ్మారే, మాధవరావుసాలై, కె ఎల్, నరసింహారావు, పూలా. నాగయ్యలు ప్రతిపక్షంనుండి చర్చలోపాల్గొన్నారు సాంఘిక సేవాశాఖ నిర్వహణను గురించి కాంగ్రెస్ సభ్యుడు అంబాదాస్‌కూడా విమర్శించి ఆశాఖపై పూర్తి కంట్రోలును ముఖ్యమంత్రియే ఉంచుకోవాలని సూచించారు చర్చలో తులసీరాం కాస్లే, గైక్వాడ్ (కాం)లు కూడా పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం

ప్రతిపక్షంవారు, కాంగ్రెస్‌వారు కూడా సాంఘికసేవాశాఖపై కావించిన విమర్శనరైనదికాదంటూ ముఖ్యమంత్రి ఇలా తెలిపారు:

"హరిజనోద్ధరణకృషికి సాంఘిక సేవాశాఖను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మొట్టమొదటి రాష్ట్రం మనదే. శాస్త్రాల తరబడి పాతుకుపోయిన సాంఘిక అసమానత్వాలను నిర్మూలించడం కష్టసాధ్యం కనీసం 'తగు ఫలితాలు కనిపించాలంటే 20 సంవత్సరాల కృషి అవసరం. నెమ్మదిగానైనప్పటికీ సాంఘిక సేవాశాఖ కృషి జేస్తూనే ఉంది. మంజూరీలుకొన్ని ఆలస్యమౌతున్నాయి అది ఒక్క యీశాఖలోపం మాత్రమే కాదు. సాంఘికసేవాశాఖ స్కీములు కొన్ని ఆర్థిక శాఖకు కొన్ని కేంద్రానికి పంపబడాలి. అందువల్ల కొంత ఆలస్యం జరుగవచ్చు. ఈ లోపం తొలగించే కృషి సాగుతున్నది. ఈయేడాది షెడ్యూల్డుతరగతులవారి సేద్యానికై 189308 ఎకరాలు; గృహ నిర్మాణానికై 2541 ఎకరాలు ఇవ్వబడ్డాయి. ప్రతిపక్షాలు ప్రభుత్వంలో పాలుపంచుకోవడం చూడగలవుగాని మంచిపనులను గ్రహించజాలవు"

హైద్రాబాద్ శాసనసభానమూనాసేశం మార్చి 24వతేదీ సాయంత్రం కాక ఉదయం 8 - 30లకు జరుగుతుంది. అసెంబ్లీ 26వనమూనాసేశం ఉండదు. ఆనాటి కార్యక్రమం 27వతేదీ ఆదివారంనాడు జరుపబడుతుంది. ఆరోజు ఉదయం 9నుండి 12-30, సాయంత్రం 3 -30 నుండి 8గంటలకు అసెంబ్లీ సమావేశం ఉంటుంది. [ఎ—ఎన్. ఎస్]

రావు- రెడ్డి విభేదాలంటూ లేనేలేవు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

హైద్రాబాద్, మార్చి 17

రావు-రెడ్డి విభేదాలంటూ లేనే లేవనీ ప్రభుత్వ పరిపాలనావ్యవహారాల్లో యీ విభేదాలు పనిచేస్తున్నాయన్న ప్రతిపక్షారోపణ అసత్యమనీ నేడు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు ప్రకటించారు. కాంగ్రెస్‌ను దుయ్యబట్టడానికి కొందరు వ్యక్తులు ఇటువంటి అపప్రథలు లేవదీస్తున్నారని ఆయనఅన్నారు.

పి.సి.సి. అధ్యక్షఎన్నికలో తానొకరిని, శ్రీ రంగారెడ్డిగారు మరొకరిని బలపరచదలిచినంతమాత్రాన యివో విభేదాలనీ అనడం సత్యమూరమైన విషయమని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ గ్రూపు రాజకీయాలంటూ ఉండి అవి పరిపాలనలో ప్రతిఫలించుతున్నట్టయితే తానుగాని ఈ మంత్రులుగాని అధికారానికి రాజీనామా ఇవ్వగలమని ముఖ్యమంత్రి అన్నారు.

ఒకవేళ ప్రతిపక్షనాయకుడన్నట్లు విభేదాలు ఉన్నప్పటికీ ఆవిషయము ప్రతిపక్షనాయకునికిఅవసరం కమ్యూనిస్టుపార్టీకూడా లోలోపల విభేదాలతో క్రుళ్ళిపోతున్నది. అంతమాత్రాన ప్రతిపక్ష నాయకునికి ఆవిషయాన్ని అంటగట్టగలమా? అని ముఖ్యమంత్రి అన్నారు. (ఎ.ఎన్.ఎస్.)

'కమ్యూనిస్టుపార్టీ వెనుకటిమార్గం త్రొక్కబోదు'

పార్టీపై వేసే యీ 'అభాండాలను' బహిరంగవిచారణకు పెట్టాలని శ్రీదేశపాండే

హైద్రాబాద్, మార్చి 17

కమ్యూనిస్టుపార్టీ తిరిగి హింసావిధానానికి దిగదలుస్తున్నదని నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి కావించిన ప్రకటనపైనేడు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆరోపణలపై బహిరంగ విచారణ జరిపించవలసిందిగా కోరారు. కమ్యూనిస్టుపార్టీకి తిరిగి 'వెనుకటిమార్గం' త్రొక్కాలన్న అభిప్రాయం లేదని ఆయన అన్నారు.

సోమవారంనాడు రామాయంపేట పంచాయతీ ఎన్నికల విషయమై తాను కావించిన ప్రకటనలో కొన్నిభాగాలను ముఖ్యమంత్రి సందర్భం లేకుండా వేరుగా అన్వయించారనీ రామాయంపేటలో కాంగ్రెస్‌వారుల దౌర్జన్యం గురించి మాట్లాడుతూ తాను మూడేళ్ళపాటు 35వేలమంది సాయుధుల్ని ఎదుర్కొని నిలువగలిగిన కమ్యూనిస్టుపార్టీ యిటువంటి దౌర్జన్యాలకు మాత్రమే లొంగిపోదనే భావంతో ఆ నాడు ప్రసంగించానని కమ్యూనిస్టుపార్టీకి ప్రజాస్వామ్య సిద్ధాంతాల్లో నమ్మకముందని ఇప్పుడు స్పష్టం చేస్తున్నానని శ్రీ దేశపాండే తెలిపారు.

మూడేళ్ళక్రితం సాయుధపోరాటాన్ని విరమించినప్పటినుండి కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలకు, ప్రజాస్వామ్య పద్ధతులకు కట్టుబడిఉంది. ప్రభుత్వం పాసిస్టుతత్వాన్ని ప్రదర్శిస్తే తప్ప తిరిగి పాతపద్ధతుల్ని గూర్చి కమ్యూనిస్టుపార్టీ ఆలోచించనక్కరలేదు అని దేశపాండే తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీపై ముఖ్యమంత్రి అభాండాలు వేశారంటూ ఆయనఆరోపణలు విచారణీయాలన్నారు. స్థానిక వార్తాసంస్థ ఎ. ఎ. ఎస్ ద్వారా పత్రికలకు విడుదలచేయబడిన ఖమ్మంప్రాంతపు దౌర్జన్య వార్తలతో కమ్యూనిస్టులకేమీ సంబంధం లేదనీ యీదౌర్జన్యాలకు రావు- రెడ్డి గ్రూపులరాజకీయాలు కారణమనీ అసలునుదాచిపెట్టి కమ్యూనిస్టు పార్టీని అపఖ్యాతిపాలు చేయడానికేయీవార్త ఉద్దేశించబడిందనీ పైగా ఆవార్తను ముఖ్యమంత్రి సమర్థించడం విచిత్రంగా ఉందనీ శ్రీ దేశపాండే తన ప్రసంగంలో అన్నారు.

ముఖ్యమంత్రి తమ ఆరోపణలను ఉపసంహరించుకోవాలి లేదా, అసెంబ్లీ సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటుచేసి బహిరంగవిచారణజరిపించాలి అని శ్రీ దేశపాండే కోరారు. (యు. పి. ఐ)

హైద్రాబాద్‌లో నూతన వైద్య కళాశాల

1955 జూన్‌లో తెరువబడగలదు

హయిద్రాబాద్, మార్చి 17

ఏర్పరచబడబోయేక్రొత్త మెడికల్ కళాశాలకు డా॥ ఎన్. దత్త్యా. బోర్డీకర్ కార్యదర్శిగా నియమింపబడినారు. ఈ క్రొత్తవైద్య కళాశాల హయిద్రాబాద్ నగరంలో 1955 జూన్‌లో తెరువబడగలదు.

అఖిల భారత వైద్యసంస్థ హైద్రాబాద్‌శాఖ ఆధ్వర్యంలో ఈకళాశాల పనిచేయగలదు.

సుల్తాన్‌బజారులోని ఈసంస్థకార్యాలయంలో ఈ నూతన వైద్యకళాశాలకు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చును. కార్యాలయంతెరచి ఉంచబడు సమయం సాయంత్రం 7 నుండి 8 గంటలు. (ఎ-ఎన్-ఎస్)

టికెట్లులేని ప్రయాణీకులు

1954 డిసెంబర్‌లో రు. 146 వేల వసూలు

హయిద్రాబాద్, మార్చి 17

1954 డిసెంబర్ నెలలో టికెట్లు లేకుండా లేక బుక్ చేయబడని కొంతభాగం బుక్‌చేయబడిన సామానులతో సెంటల్ రైల్వేపై ప్రయాణించారని వీరివల్ల రు. 146925 వసూలు చేయబడినదని తెలువబడుతున్నది.

పైనచూపబడిన సంఖ్యగాక ఇంకా 103860 మందికి స్వల్ప జరిమానాలు చేయబడి ఇట్టివారిమంది రు. 145939 వసూలు చేయబడినవి.

1954 డిసెంబర్‌లో భారతరైల్వేల చట్టం సెక్షన్ 118ని అనుసరించి 33 మంది ప్రాసిక్యూట్ చేయబడినారు. వీరంతా ఫుట్‌బోర్డులపై ప్రయాణం చేసియుండిరి. ఈ కేసులు చాలావరకు బొంబాయి సబర్బన్ సెక్షన్‌కు సంబంధించినవి. వీటిలో 285 మందికి శిక్షలు వేయబడినవని మిగతా 38 మందిలో 33 గురు విడుదలచేయబడినారు. 5 కేసులు విచారణలో ఉన్నవి. (యు-పి-ఐ)

1955 సంవత్సరపు సెలక్షన్లు

కొత్తగూడెంలోని స్త్రీ, పురుషులలో

కొత్తగూడెం, మార్చి 17

1955 సంవత్సరానికి మిస్టర్ కొత్తగూడెంగా సెంటల్ టైపింగ్ బ్రాంచికెందిన కె. వి. ఎస్. యాజులు ఎన్నికయినారు. ఇదే సంవత్సరానికి మిస్ కొత్తగూడెంగా మిస్టర్ బిర్టు కూతురు మిస్ బిర్టుసెలక్టయినది. బిర్లీ సిట్‌యొక్క మిస్టర్ రామారావు సర్వీసెస్ పరియు సంటల్ రక్షణ సీనియర్ ఇన్‌స్పెక్టర్ కూతురు మిస్ నజనీ తేజ్ వానికికూడా బహుమతులు పంచబడినవి.

బుదితగడ్డ బస్తీయొక్క 105 సంవత్సరాల ముదునలి శ్రీ బుద్ధు 1955 సంవత్సరపు పెద్ద మనిషిగా ఎన్నుకోబడినాడు. 1955 సంవత్సరపు పెద్ద వనితగా బాబూ క్యాంపు యొక్క శ్రీమతి దర్శిపోసి ఎన్నికయినది. (యు-పి-ఐ)

నెహ్రూకు మాత్రమే విశ్వాసపాత్రంగా ఉంటానని

ప్రకాశంగారి ప్రకటన

కాంగ్రెస్‌నుండి తాను వైదొలగబోనని స్పష్టీకరణ

కర్నూల్, మార్చి 17

ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి, వయోవృద్ధుడైన ఆంధ్ర కేసరి శ్రీ ప్రకాశంపంతులుగారు నేడిక్కడ ఒకబహిరంగసభలోమాట్లాడుతూ ఐక్య కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం విషయమై హైకమాండుతోవచ్చిన అభిప్రాయ భేదాలవల్ల తాను కాంగ్రెస్‌నుండి వైదొలుగుతానన్న అనుమానాలు అక్కరలేదన్నారు. తాను జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన్ని అంగీకరించాననీ కనుక చనిపోయేవరకు ఆయనకు తాను విశ్వాసపాత్రంగాఉంటాననికూడా ప్రకాశంగారన్నారు.

మార్చి 20 న జరిగే పార్టీ నాయకుని ఎన్నికకు తాను పోటీచేసేదీ లేనిదీ మాత్రం ఆయన నేటి స్పష్టంగా చెప్పలేదు.

అసలు ఆంధ్ర వ్యవహారాలను నెహ్రూ తీర్చవలసిఉంది. కాబట్టి నెహ్రూతీర్పుకు మాత్రమే నేనంగీకరిస్తాను అని ప్రకాశంగారు నేడు ప్రకటించారు.

ఐక్య కాంగ్రెస్ ఎందుకు గెలిచింది?

"ఎన్నికల్లో ఐక్యకాంగ్రెస్ గెల్చినకు ధనం, ప్రచారంకాదు కారణాలు; ప్రకాశం మంత్రివర్గం సాధించిన అద్భుత విజయాలే కారణం. అందువల్ల వెనుకటి మంత్రివర్గములో వారంతా తిరిగి యీ మంత్రివర్గములోనూ ఉండవలసిఉంటుంది. ఆంధ్ర ప్రజలు తిరిగి పాత మంత్రివర్గాన్నే అధికారంలోఉండగా చూడాలనుకుంటున్నారు. ఇంతకన్నా నేనువివరించవలసిలేదు" అని ప్రకాశంగారు తెలిపారు.

ఆంధ్రలో కమ్యూనిస్టుల అపజయం అంతర్జాతీయ విలువకలిగి నెహ్రూ ఖ్యాతిని ఇనుమడింపజేసింది. ఐక్య ఫ్రంట్ రూపంలో ఆంధ్ర ప్రజలు కాంక్షించినకృషి అధికారంచేపట్టే సమయానికి వచ్చుతుందనే అభిప్రాయం నిమాత్రం నిర్వచనంకాదు పనిజరగాలని ప్రకాశంగారు పేర్కొన్నారు. [యు. పి. ఐ]

పునరావాసశాఖ అసిస్టెంటు కార్యదర్శి మృతి

ఉస్మానాబాద్‌వద్ద జీపుకారు ప్రమాదం

హైద్రాబాద్, మార్చి 17

ఈ ఉదయం ఉస్మానాబాద్ వద్ద ఎదురుబొదురుగా వస్తున్న ఒకలారీ, ఒక జీపుకారు తీవ్రంగా ఢీకొన్నందున జరిగిన ప్రమాదంలో రాష్ట్రపునరావాస శాఖ అసిస్టెంటు కార్యదర్శి ఫిరోజ్ షా జహాంగీర్‌జీ మెహతాతో పాటు మరి ఇరువురు మరణించారు. మరిఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఈప్రమాదంలో జీపు లో ఉన్న అయిదుగురికి గాయాలు తగిలాయి. శ్రీమెహతాఉస్మానాబాద్ ఆసుపత్రిలోయీమధ్యాహ్నం 2 గంటలకు మరణించారు.

శ్రీ మెహతా కళేబరం యీ సాయంత్రమే నగరానికి తేబడింది. అంత్యక్రియలు రేపు ఉదయం 8 గంటలకు జరుగుతాయి.

హుస్సేన్‌సాగర్‌లో ఈతకు వెళ్ళిమృతి

ఈనేలమధ్యాహ్నం 3-30 గంటలకు హుస్సేన్‌సాగర్‌లో స్నేహితులతో యీతకువెళ్ళిన ఆర్. ఇ. ఫ్రాన్సిస్ అనునాతడు ప్రమాదవశాత్తు నీటమునిగి మరణించాడు. తోటివారు అతనిని కాపాడడానికిగాను పోలీసుల సహాయాన్ని కోరారు కాని ఆతడు సహాయం అందేలోగానే చనిపోయాడు. శవం 6 గంటలకు అగ్నిమకుల సహాయంతో బయటికి తీయబడింది ఫ్రాన్సిస్ వయస్సు (25)సం॥, మింట్‌లో ఫిట్టర్‌గా పనిచేస్తున్నవ్యక్తి.

పాతగిర్నీ పనిచేసేందుకు 22 లక్షలవసరం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 17

నిరుద్యోగ నివారణకు కేంద్ర ప్రభుత్వాలోచనలో ఉన్నట్లు నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రకార్మికమంత్రి డా॥ మేల్కోటే తెలిపారు. ఈ పథకం ప్రకారం 50 మంది అంతకుమించి పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థల్లో కరువుభృతితో పాటు రు. 100 గాని అంతకుతక్కువగాని వేతనాలు పుచ్చుకొనే 16 నుండి 50 సంవత్సరాలలోపు వయస్సుగల వారు కనీసం ఏడాదైనాపనిచేసి ఉన్నట్లయితే లాభం పొందగలరని ఆయన అన్నారు. ఉద్యోగంనుండి తొలగింపబడే వారు యీ స్కీము ప్రకారం మగకార్మికునికి రు. 35, స్త్రీకి రు. 24 ఆరునెలలపాటు లేదా తిరిగి ఉద్యోగం లభించేవరకు (ఏది తక్కువవ్యవధి అయితే అది) ఇవ్వబడగలనని యీ స్కీముకుగాను వర్కరు, యజమానికిని రూపాయికి పైసన్నర, ప్రభుత్వం 6 పైసలు చొప్పున ఇవ్వాల్సిఉంటుందనీ ఆయన వివరించారు.

పాతగిర్నీ వివాదం

పి. హెచ్. వెంకట్రామారావు ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ మేల్కోటే పాతగిర్నీని తెరిపించడానికి ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నించిందనీ అయినా యంత్రాలు చాలపాతవి కాబట్టి తిరిగి గిర్నీని తెరువడం లాభకరం కాబోదని తెలిసిందనీపాతగిర్నీ కార్మికుల జీవికకరసరిస్థితి ప్రభుత్వానికి తెలియుననీ అన్నారు.

ముఖ్యమంత్రి యీ విషయంలో జోక్యం తీసుకొని డా॥ రాజబహద్దర్ గౌడ్ త్రైపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారనీ ఆసమయంలో పాతగిర్నీ నిర్వహణకు మహబూబ్ పహిమిల్స్‌వారిని అభ్యర్థించగా వారు పాతగిర్నీ తరఫున 70 లక్షల అప్పు ఉన్నందున తాము నిర్వహింప నిరాకరించారనీ అన్నారు. అసలు పాతగిర్నీని తిరిగి నడపాలంటే కార్మికులు వలసిన 1.5 లక్షలు కాకమరో 20 లక్షలు అవసరమని ఆయనఅన్నారు.

అనుబంధప్రశ్నకు జవాబిస్తూ డా॥ మేల్కోటే 1700 కార్మికులు నిరుద్యోగులుగా ఉండాలని ప్రభుత్వంఅనుకోడం లేదనీ వారికి వేరే ఉద్యోగాలు చూపినా బహుశా ప్రతిపక్షాల సలహానుసరించి కాబోలు కార్మికులు వాటికి అంగీకరించలేదనీ అన్నారు. పారిశ్రామిక న్యాయస్థానం తీర్పును పాతగిర్నీ మేనేజిమెంటు అమలు జరుపలేదనీ ఆ అవకాశంలేకుండానే అదిలిక్విడేషన్‌కు వచ్చిందనీ కూడా ఆయన అన్నారు.

భూసాపూర్ ప్రాజెక్టుపై 1955 జనవరి ఆఖరు వరకు 34.41 లక్షలు[ఐ ఐ] ఖర్చయినట్లు యీ ప్రాజెక్టుపని 1955 ఆఖరుకు పూర్తి కాగలట్లు మరో ప్రశ్నకు మేల్కోటే జవాబిచ్చారు.

అబ్దుర్ రహమాన్ ప్రశ్నకుజవాబిస్తూ ముఖ్యమంత్రి జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో 103 పాస్‌పోర్టు కేసులు(ఫిబ్రవరి ఆఖరుకు) విచారణలో ఉన్నాయనీ వీసాలు రాష్ట్రప్రభుత్వంఇచ్చేవికావనీ తెలిపారు. ప్రభుత్వానికి ఎట్టఖర్చు తగులకుండా జగద్గురు శంకరాచార్య మహరాజ్‌కు స్వాగతాలు ఏర్పాటు చేయాల్సిందిగా అన్నిజిల్లాల కలెక్టర్లను కోరడం జరిగినట్లుకూడా ఆయన మరో ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. కాలుదారీ చట్టం [1954]లోని 11, 12, 13 సెక్షన్లను సక్రమంగా అమలుజరిపే విషయమై తహసీల్దారుకు సర్క్యులర్ జారీ చేయడాన్ని గురించి ప్రభుత్వ మూలో చిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

పూర్ణా ప్రాజక్టుకొరకు 1955-56 బడ్జెట్‌లో 10 లక్షలు కేటాయించబడినట్లు పి. డబ్ల్యు. డి. మంత్రి అన్నారు. [ఎ. ఎన్. ఎస్]

ట్రాంబేరిఫైనరీ

తిరోలీలో డాక్యుమెంటరీ ప్రదర్శనం

సికింద్రాబాద్, మార్చి 17

ట్రాంబేలోనేడు బర్మాషెల్ రిఫైనరీ ప్రారంభోత్సవ సందర్భంగా బర్మాషెల్ సికింద్రాబాద్ డివిజన్ వారు తిరోలీ సినిమాలో ట్రాంబే శుద్ధి కర్మాగారం నిర్మాణాన్ని గురించిన ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. అస్సాంలోనిరత్న ఆయిల్ రిఫైనరీని గురించి, విమాన యానంలో ఆయిల్ వినియోగాన్ని గూర్చి మరిరెండు చిత్రాలు చూపబడ్డాయి. సికింద్రాబాద్ బర్మాషెల్ డివిజనల్ మేనేజర్ పి. బి. మేనాస్తు చిత్రప్రదర్శనానికి ఆహూతులైనవారందరకు అల్పాహార విందుజరిపారు.

ఈనేలసాయంత్రమే ట్రాంబేలో ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ బర్మాషెల్ రిఫయినరీకి ప్రారంభోత్సవం జరిపారు. నాగపూర్ దుర్ఘటన అనంతరం యీసారితయిన ఆగమన సందర్భంలో బ్రహ్మాండంగా రక్షణ ఏర్పాట్లుచేయబడ్డాయి

పాతగిర్నీ పనిచేసేందుకు 22 లక్షలవసరం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 17

నిరుద్యోగ నివారణకు కేంద్ర ప్రభుత్వాలోచనలో ఉన్నట్లు నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రకార్మికమంత్రి డా॥ మేల్కోటే తెలిపారు. ఈ పథకం ప్రకారం 50 మంది అంతకుమించి పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థల్లో కరువుభృతితో పాటు రు. 100 గాని అంతకుతక్కువగాని వేతనాలు పుచ్చుకొనే 16 నుండి 50 సంవత్సరాలలోపు వయస్సుగల వారు కనీసం ఏడాదైనాపనిచేసి ఉన్నట్లయితే లాభం పొందగలరని ఆయన అన్నారు. ఉద్యోగంనుండి తొలగింపబడే వారు యీ స్కీము ప్రకారం మగకార్మికునికి రు. 35, స్త్రీకి రు. 24 ఆరునెలలపాటు లేదా తిరిగి ఉద్యోగం లభించేవరకు (ఏది తక్కువవ్యవధి అయితే అది) ఇవ్వబడగలనని యీ స్కీముకుగాను వర్కరు, యజమానికిని రూపాయికి పైసన్నర, ప్రభుత్వం 6 పైసలు చొప్పున ఇవ్వాల్సిఉంటుందనీ ఆయన వివరించారు.

పాతగిర్నీ వివాదం

పి. హెచ్. వెంకట్రామారావు ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ మేల్కోటే పాతగిర్నీని తెరిపించడానికి ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నించిందనీ అయినా యంత్రాలు చాలపాతవి కాబట్టి తిరిగి గిర్నీని తెరువడం లాభకరం కాబోదని తెలిసిందనీపాతగిర్నీ కార్మికుల జీవికకరసరిస్థితి ప్రభుత్వానికి తెలియుననీ అన్నారు.

ముఖ్యమంత్రి యీ విషయంలో జోక్యం తీసుకొని డా॥ రాజబహద్దర్ గౌడ్ త్రైపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారనీ ఆసమయంలో పాతగిర్నీ నిర్వహణకు మహబూబ్ పహిమిల్స్‌వారిని అభ్యర్థించగా వారు పాతగిర్నీ తరఫున 70 లక్షల అప్పు ఉన్నందున తాము నిర్వహింప నిరాకరించారనీ అన్నారు. అసలు పాతగిర్నీని తిరిగి నడపాలంటే కార్మికులకు వలసిన 1.5 లక్షలు కాకమరో 20 లక్షలు అవసరమని ఆయనఅన్నారు.

అనుబంధప్రశ్నకు జవాబిస్తూ డా॥ మేల్కోటే 1700 కార్మికులు నిరుద్యోగులుగా ఉండాలని ప్రభుత్వంఅనుకోడం లేదనీ వారికి వేరే ఉద్యోగాలు చూపినా బహుశా ప్రతిపక్షాల సలహానుసరించి కాబోలు కార్మికులు వాటికి అంగీకరించలేదనీ అన్నారు. పారిశ్రామిక న్యాయస్థానం తీర్పును పాతగిర్నీ మేనేజిమెంటు అమలు జరుపలేదనీ ఆ అవకాశంలేకుండానే అదిలిక్విడేషన్‌కు వచ్చిందనీ కూడా ఆయన అన్నారు.

భూసాపూర్ ప్రాజెక్టుపై 1955 జనవరి ఆఖరు వరకు 34.41 లక్షలు[ఐ ఐ] ఖర్చయినట్లు యీ ప్రాజెక్టుపని 1955 ఆఖరుకు పూర్తి కాగలట్లు మరో ప్రశ్నకు మేల్కోటే జవాబిచ్చారు.

అబ్దుర్ రహమాన్ ప్రశ్నకుజవాబిస్తూ ముఖ్యమంత్రి జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో 103 పాస్‌పోర్టు కేసులు(ఫిబ్రవరి ఆఖరుకు) విచారణలో ఉన్నాయనీ వీసాలు రాష్ట్రప్రభుత్వంఇచ్చేవికావనీ తెలిపారు. ప్రభుత్వానికి ఎట్టఖర్చు తగులకుండా జగద్గురు శంకరాచార్య మహరాజ్‌కు స్వాగతాలు ఏర్పాటు చేయాల్సిందిగా అన్నిజిల్లాల కలెక్టర్లను కోరడం జరిగినట్లుకూడా ఆయన మరో ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. కాలుదారీ చట్టం [1954]లోని 11, 12, 13 సెక్షన్లను సక్రమంగా అమలుజరిపే విషయమై తహసీల్దారుకు సర్క్యులర్ జారీ చేయడాన్ని గురించి ప్రభుత్వ మూలో చిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

పూర్ణా ప్రాజక్టుకొరకు 1955-56 బడ్జెట్‌లో 10 లక్షలు కేటాయించబడినట్లు పి. డబ్ల్యు. డి. మంత్రి అన్నారు. [ఎ. ఎన్. ఎస్]

ధనబాద్, మార్చి 17

ఝారియావద్దగల పోద్దార్ సారాలోనినివసిస్తున్న ఒకధిభార్ స్త్రీకి రెండు తలకాయలు, 4 చేతులు, మూడు కాళ్లుగల ఒక వింతశిశువు జన్మించింది. కాని ఈశిశువు పుట్టగానే మరణించింది. [యు. పి- ఐ]

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్

రవాణాఇబ్బందుల తెలుపుటకు ప్రతినిధివర్గం

హయిదరాబాద్, మార్చి 17

కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ప్రతినిధివర్గం సెంట్రల్‌రైల్వే మేనేజర్ హయిద్రాబాదుకు వచ్చినప్పుడు వారినికలువగలరు. ఈప్రతినిధివర్గంలో ముకుందదాస్ బులాని బంకటలాల్ బద్రుకా, జి-ఎల్- సాంఘి, ఎస్-జి- బద్రుకా, వానుదేవనాయక్ శోకసిలాల్ జి కపాడియాఉండగలరు

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో రవాణాసౌకర్యాలు సరిగా లేవని నాంపల్లి సికింద్రాబాద్, తదితర స్టేషన్‌లలో గూడ్స్‌షెడ్‌ల నిర్మించుటలో తలెత్తుకున్న ఇబ్బందులు వివిధ ప్రతినిధివర్గం సెంట్రల్‌రైల్వే మేనేజర్‌కు తెలుపగలదు- మూనెఎకు మరికై టాంక్‌వాగనులు సరఫరాచేసే కుయన్య కూడా వీరివర్చిలోకి రాగలదు. (ఎ. ఎన్. ఎస్)



ప్రతిలోట అమ్మబడును

ప్రభుత్వం ప్రజలకు చేసే సౌకర్యాలు

శ్రీ జైరామా రెడ్డిగారి (ఎ.ఎల్.ఏ) వివరణ

మెదక్ మార్చి 17

12 వ తేదీన మెదక్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జయరామా రెడ్డి నర్సాపు నకు పురవెళ్ళిరి. రాత్రి అచ్చటినుండి తాలూకా అధ్యక్షులను గాజుల వీరయ్యగారితో కలసి వెళ్ళిరన్నె గ్రామమునకు వెళ్ళిరి. అచట లింగంపల్లి కోటాల్, ధర్మాసాగరం మొదలగు గ్రామాల ప్రజలు అనేకులునచ్చిరి. పొరంబోకు మొదలగు భూపంపక కమిటీ సభ్యులు ముకుంద రెడ్డి, దత్తయ్య కిష్టాగౌడు గారలు వచ్చిరి. సుమారు 3 వందల ఎకరములు భారిచ్ ఖాతా మొదలగు భూములు హరిజనులకు మరియు లంబాడి మొదలగువారలకు పంపకముచేయబడెను, భూపంపకము తరువాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ప్రజాసమూహమున ఉపన్యసించుచు తక్కువభూమిలో ఎక్కువపంట పండించే విషయమై తెలుపుచు కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలకు చేయజాలిన సహాయము చేయుచున్నదనియు ఆర్థిక వ్యవస్థను బాగు చేయుటకు నీటివసతులపై లక్షలరూపాయలఖర్చు పెట్టుచున్నదనియు. ఖుష్కి భూములను తరిభూములమాదిరి గాతయారుచేయుచున్నదనియు తెలిపిరి అటుపై చౌదరి చెరువుయొక్క తూముచెడిపోయినదని ప్రజలు అధ్యక్షులవారినితోలుకవెళ్ళి చూపగా దురుస్తు చేయించుటకు హామీనొసంగిరి.

వెల్కెన్నెనుంచి సుమ్మడిదల గ్రామమునకు గాజులవీరయ్య మొదలగు వారలతో కలసివేరిరి. ఊరేగింపు జరిగెను. అటుపైగొప్ప బహిరంగసభ జరిగెను, దానిలో తాలూకా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఉపన్యసించిరి. జిల్లా అధ్యక్షుల పంచాయితీకమిటీ ఆశయములను తెలుపు ప్రజలు తమ శక్తికొలది, టాక్సు పంచాయితీకమిటీకి చెల్లించుచు గ్రామసౌభాగ్యము కొరకు తోడ్పడాలని కోరిరి.

జాతీయ వాలంటీర్ బాల శిక్షణ కేంద్రాలు

మే మొదటి వారములో ప్రారంభం

హయిదరాబాద్, మార్చి 17

జాతీయ వాలంటీరు దళ శిక్షణ కేంద్రాలు ఈ సంవత్సరం హయిదరాబాదురాష్ట్రములో నెలకొల్పబడుతాయి. ఇవి మే మొదటి వారంలో ప్రారంభమవుతాయని అధికారిక వర్గాల ద్వారా తెలుస్తున్నది

ప్రతి కేంద్రంలోను 500 మంది వాలంటీర్లకు 30రోజుల పాటు శిక్షణ గరపబడుతుంది. మొదటి రెండు కేంద్రాలు హయిదరాబాద్, ఉస్మానాబాద్ జిల్లాలలో నెలకొల్పబడుతాయి.

టెరిటోరియల్ ఆర్మీ కేంద్రనలహా సంఘసిఫార్సుల ననుసరించి జాతీయ వాలంటీరీ దళానికి శిక్షణ గరపాలనే ప్రణాళికక్రిందనే ఈ కేంద్రాలు నెలకొల్పబడుతున్నవి. ఈప్రణాళిక వ్యయము మొత్తము భారత దేశములో 500,000 మందికి మిలటరీ శిక్షణవేయ ఐదేండ్ల కాలములో ఏర్పాటు చేయబడును. ప్రతీడి 5వందల మంది గల 2 వందలు కేంద్రాలు ఏటా దీనికై ఏర్పాటు చేయబడుతాయి. ఈ శిక్షణ అనంతరం ఆర్జిలరీ టెరిటోరియల్ ఆర్మీ శిక్షణ ఉంటుంది. ఇంజనీరింగు, విద్య, ప్రథమచికిత్స, ఆరోగ్యం, డ్రిల్లు, శారీరక శిక్షణ మున్నగునవి యిందుఉంటాయి.

చాలా చౌకగా అణు విద్యుచ్ఛక్తి

వాషింగ్టన్, మార్చి 17

ప్రస్తుతం చౌకగా విద్యుచ్ఛక్తిని తయారుచేస్తున్న విధానాలతో అణు విద్యుదుత్పత్తి విధానాలు 1960నాటికి వ్యాపారరీత్యా పోటీ చేయగలదని అమెరికా ప్రతినిధి సభాసభ్యుడు కారల్ వర్హామ్ ఊహిస్తున్నారు. అమెరికా కాంగ్రెసు యొక్క సంయుక్త అణుశక్తి సంఘఉపాధ్యక్షుడు కారల్ వర్హామ్. పెట్రోలు, బొగ్గు, నీటివల్ల పనిచేసే యంత్రాలచే తయారుచేయబడే విద్యుచ్ఛక్తి. అంతగా విద్యుచ్ఛక్తి తయారు చేయుటకు యాటమిక్ రియాక్టర్ మరిరెండు సంవత్సరాలలో నిర్మించబడవచ్చునని కూడా ఆయన అన్నారు.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

జయ సంవత్సరాఫాల్గుణ బహుళ ౯

శుక్రవారము

కమ్యూనిస్టు పద్ధతులు?

హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు తమ అధీనములో నున్న శాఖల బడ్జెటు డిమాండ్లపై శాసనసభలో నువన్యసిస్తూ కొన్ని ఆందోళనకరమైన విషయాలను వెల్లడించినారు. కొందరు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు మరియు తదనుబంధ సంస్థల సభ్యులు తాము గత రెండు సంవత్సరాలనుండి అవలంబిస్తున్న పద్ధతులను మార్చుకొని ఒక క్రొత్త మార్గాన్ని అన్వేషించుటకు తలపెడుతున్నట్లు ప్రభుత్వానికి వార్తలు అందుచున్నవని ముఖ్యమంత్రిగారు వెల్లడించినారు. ప్రతిపక్షనాయకుడు శ్రీ వి. డి. దేశపాండే 35 వేల మంది సాయుధదళాలను మూడు సంవత్సరాలు ఎదిరించిన కమ్యూనిస్టుపార్టీ యెట్టి పరిస్థితినైనా యెదుర్కోగలదని గత సోమవారమునాడు శాసనసభలోనే బెదిరించుట యిందుకు తార్కాణమని శ్రీ రామకృష్ణారావుగారు పలికిరి.

జిల్లాలనుండివచ్చే వార్తలు కూడ దీనికి కొంత ఆధారాన్ని కల్పిస్తున్నట్లు శాసనవస్తున్నది. ఫిబ్రవరినెలలో ఖమ్మంతాలూకా యొక్క పాలేరు, జక్కపల్లి, తూటికుంట్ల తదితరగ్రామాలలో జరిగిన సంఘటనలు ప్రభుత్వాన్ని మేల్కొలుపక తప్పవు. తూటికుంట్ల గ్రామంలో నాలుగు యిండ్ల దోపిడి. సాలేరు గ్రామములో ఆర్. అనంతరెడ్డిగారి యింటిపై దాడిని మరేవిధంగా అన్వయించుకోవలెనో తెలియవచ్చుట లేదు. ప్రభుత్వ మిట్టి సంఘటనలపట్ల ప్రత్యేక శ్రద్ధ బూని సకాలంలో చర్య గైకొంటే తప్ప పరిస్థితి శ్రుతి మించి రాగాన పడవచ్చును. దురదృష్టవశాత్తు హోం శాఖ తెలంగాణతో అధిక పరిచయం గాని, సంబంధంగాని లేనివారి చేతుల్లోనుంది. అందుచే ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ వహించుట అవసరం. అట్లు జరుగనిచో జనసామాన్యంలో భయాందోళన వ్యాపించగలదు. ఒకసారి చేయిజారిన పరిస్థితిని తిరిగి అదుపులోనికి తెచ్చుటకు అధిక ప్రయాస పడవలసి వచ్చును. ప్రభుత్వం పూర్వానుభవంవలన లాభపడవలసియున్నది.

తమఉపన్యాసానికిఅన్వయించ అది కాదని చెప్పుచు తాము రామాయంపేట పంచాయతి యెన్నికల విషయం ప్రస్తావించియుంటిమని శ్రీ దేశపాండేగారు సమాధానమిచ్చిరి. అట్లే కావచ్చును. కాని యితరత్రా కనబడే సూచనలను చూచి చూడనట్లుండుటకు వీలు లేదుకదా! కమ్యూనిస్టు పద్ధతులు తిరిగి పూర్వపు తప్పుడు మార్గాలలో పడకపోతే అందరూ హర్షిస్తారు. కాని ప్రభుత్వానికి అనుమానాలు కల్గినచో తగు చర్య లవలంబించక తప్పదు. శ్రీ దేశపాండే వచ్చే విషయాలను సూచించే ప్రయత్నం చేసినచో హైదరాబాద్ ప్రభుత్వమే గాక ఇండియా ప్రభుత్వంకూడ తీక్ష్ణంగా ఆలోచించి శాంతి భద్రతలను పరిపోషించుటకై అవసరచర్యలు గైకొన గలదని ముఖ్యమంత్రిగారు సరియైన జవాబిచ్చినారు. ప్రతి సమస్యను దాని ప్రాముఖ్యము ననుసరించి పరిష్కరించుట అవసరము.

ఆంధ్రరాష్ట్రములో తెలుగు అపజయాన్ని ఎదుర్కొన్న తరువాత కమ్యూనిస్టులలో కొంత నైరాశ్యం కలిగినమాట వాస్తవం. ఆంధ్రప్రజలు తమకు ప్రభుత్వ బాధ్యతను అప్పగించుటకు సిద్ధముగాలేరని ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ గుర్తించుకున్నారు. తమ పద్ధతులు, సిద్ధాంతాలు విదేశాలతో సంబంధాలు భారతీయులకు నచ్చబోవని యికనైనా కమ్యూనిస్టు నాయకులు గ్రహించవలెను. ఆంధ్ర యెన్నికలకు మించిన దృష్టాంతము వారికేమి కావలెను?

మొగణ్ణి కొట్టి మొర్రో యన్నట్లున్నది, కాంగ్రెస్‌వారు తమపై దౌర్జన్యాలు సలుపుచున్నారని గోల చేయుట. ఈ నెపంతో తాము యెన్నికలలో పాల్గొనవలెనా లేదా యని ఆలోచిస్తున్నట్లు చెప్పుట వింతగానున్నది. అందులో అంతరార్థమేమిటి? అనే ప్రశ్న బయల్దేరకపోదు. ఎన్నికలలో తాము ప్రజాభిప్రాయాన్ని చూరగొనలేమని గ్రహించి అప్పుడే యితర మార్గాలు ఆలోచిస్తున్నారా? వారి నిజ స్వరూపాన్ని ప్రజలు గ్రహించినారు. ఇక యే పద్ధతులుకూడ ప్రజాదరణను బడయజాలవు. భారతీయ సంప్రదాయాలను అలవరచుకొని బాధ్యతగల ప్రతిపక్షంగా వ్యవహరించుటలోనే వారి శ్రేయస్సు యిమిడియున్నది.

కళాశాలలలో ఒత్తిడి తగ్గింపు

ప్లానింగు కమిషన్ సిఫార్సులు

నాగపూర్, మార్చి 17

కళాశాలలలో అధికజన సాంద్రతను నిరోధించడానికి గాను పోస్టల్ ద్వారా కోర్సులు, రేడియో లెక్చర్లు, ప్రైవేటుగా పరీక్షలకు హాజరుకావడానికి అవకాశము యివ్వడం మున్నగు వాటికి సౌకర్యాలు కల్పించాలని ప్లానింగ్ కమీషన్ సిఫార్సు చేసినదని విద్యామంత్రి శ్రీ బి. ఏ. మోండ్లాయి ముఖ్యప్రదేశ్ విద్యాసభలో నేడు వెల్లడించారు.

ఉన్నతవిద్యవలన లాభపడేయోగ్యతలేనివారు ఉన్నతవిద్యకు వెళ్ళకుండా ఉండడానికిగాను పెద్ద మొత్తపు సెలక్షన్ పరీక్షలు నెలకొల్పబడాలని ప్లానింగ్ కమీషన్ సిఫార్సు చేసింది. విశ్వవిద్యాలయానికి ముందుగల విద్య ప్రయోజనకరం చేయడానికి అనేకమంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలనికూడ ప్లానింగు కమీషన్ సిఫార్సుచేసింది.

హరిజనుని కొట్టిన ఫలితం

ఉద్యోగం పోగొట్టుకొన్న మామ్లత్‌దార్

బొంబాయి, మార్చి 17

ఒక హరిజన చపాసీని కొట్టిన ఒక మామ్లత్‌దారును ఉద్యోగంనుండి తొలగించడం జరిగిందని బొంబాయిముఖ్యమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు రాష్ట్ర అసెంబ్లీలోచెప్పారు.

ప్రభుత్వం పెనుకబడిన తరగతుల యిబ్బందుల్ని గమనించడం లేదనే నిమర్శకు సమాధానంగా ఆయనపై విధంగా చెప్పారు.

తూర్పు బెంగాల్ కాందిశీకులు

కలకత్తా, మార్చి 17

తూర్పుబెంగాల్‌నుండి వచ్చే కాందిశీకుల పునరావాసానికై పశ్చిమ బెంగాల్‌లో కాక ఇతర రాష్ట్రాలలో భూములు యెంతగా లభించగలవో విచారించవలసినదిగా కేంద్ర పునరావాసమంత్రాలయం ప్లానింగు కమీషన్‌ను కోరినది.

కాందిశీక పునరావాసశాఖయొక్క బడ్జెటు డిమాండ్‌పు నిన్న రాష్ట్రఅసెంబ్లీలో ప్రస్తావిస్తూ రాష్ట్ర పునరావాస మంత్రిణి శ్రీమతి రేణుకారే ఈ సమాచారాన్ని వెల్లడించినది.

శ్రీమతిరే గ్రామీణ తదితర ప్రాంతాలలో తూర్పు బెంగాల్ నుండి వచ్చే కాందిశీకు లకు భూములు లభించే అవకాశము లేదని మధ్యతరగతి ప్రజలకు కూడా ఉద్యోగాలు లభ్యంకావడము లేదని తెలిపినది.

[యు. పి. ఐ]

ప్రెస్ కమిషన్ సిఫారసులు

జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి వర్తింపచేయబడవలెనని అభ్యర్థన

శ్రీనగర్, మార్చి 17

ప్రెస్ కమిషన్ సిఫారసులు జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి కూడా వర్తింపచేయబడవలెనని కాశ్మీరు జర్నలిస్టుల సంఘం తీర్మానించినది.

మిగతా భారతదేశానికి వలెనే వర్కింగు జర్నలిస్టుల చట్టం కాశ్మీరు జమ్మూరాష్ట్రానికి వర్తింప చేయబడవలెనని కోరబడినది.

జమ్మూకాశ్మీరు రాష్ట్ర ప్రజలకు సాంఘిక మరియు పారస్పర్యహక్కులు ఇవ్వబడటాన్ని కాశ్మీరువత్రికాలరచయితలసంఘం ఆహ్వానిస్తూ మారిన పరిస్థితుల్లో ప్రజలఅవసరాల తీర్చుటకై స్టేటు ప్రెస్ మరియు పబ్లికేషన్స్ చట్టము సవరించబడవలెనని అభ్యర్థించినది.

ఇంకొక తీర్మానంలో ఈ సంఘం ఒకప్రెస్ అడ్వయిజరీ బోర్డు ఏర్పరచబడవలెనని కోరినది. భారతదేశపు వివిధరాష్ట్రాలకు కాశ్మీరు జర్నలిస్టుల సుహృద్భావ సంఘాలు పంపబడవలెనని అప్పుడే మిగతరాష్ట్రాల ప్రజలతో కాశ్మీరుప్రజల సంబంధాలు ఎక్కువ సన్నిహితం చేయుటకు దోహదమివ్వబడినటులు కాగలదన్న అభిప్రాయం తెలుపరింప బడినది.

[యు. పి. ఐ]

రష్యా విదేశాంగశాఖ క్షమాపణ

బ్రిటిష్ ఎంబాసీపై దౌర్జన్యం జరిగినందుకు

మాస్కో, మార్చి 17

గత శనివారంనాడు మాస్కోలోని బ్రిటిష్ ఎంబాసీలో జరిగిన సంఘటనకు సోవియట్ విదేశాంగశాఖక్షమాపణ చెప్పుకొన్నది. బ్రిటిష్‌రాయబార కార్యాలయంలో ప్రవేశించిన వి. ఏ. కుట్యాలోల్ అనే ఈ రష్యా పౌరుడు మానసికవ్యాధితో బాధపడుచున్నాడని రష్యా మంత్రాంగం పేర్కొన్నది:

ఇట్టిసంఘటన ఇకముందు జరుగకుండా చూడడానికి చర్యలు గైకొనబడగలవని విదేశాంగ శాఖ ఎంబాసీకి హామీ యిచ్చింది. (యు.పి ఐ)

చేనేత పరిశ్రమ

కొన్ని వివరాలు

బొంబాయి, మార్చి 17

చేనేత పరిశ్రమకు కొన్ని లక్షలమంది ప్రజలకు జీవనాధారాన్ని కల్గిస్తుంది.

ఇది దేశప్రజలలో 25 శాతి వస్త్ర అవసరాలను తీర్చును.

1941లో 20 లక్షల మగ్గాలుండగా యప్పుడు 28 లక్షల మగ్గాలున్నవి.

చేనేతమగ్గాలు ప్రత్తిమగ్గాల తయారీలో ఎక్కువశ్రద్ధ వహించును. కొన్ని సిల్కు, ఉన్నబట్టల నేతలోకూడ పని చేయును.

ఒక మగ్గానికి 20 పౌనుల ప్రత్తి దారం కావాలి. మాసానికి 100 గజాల బట్ట తయారగును తయారయే గుడ్డ పరిమాణం పలచనగాఉంటే ఎక్కువ, దళసరిగా ఉంటే తక్కువ అగును. రోజుకు 8 గంటలు పనిచేస్తే మాసానికి 150 గజాలగుడ్డ తయారగును.

దేశంలోని ఫోతీలలో చాలభాగం చేనేతబట్ట వాడబడుతున్నది.

(యు.పి.ఐ)

చేనేత పరిశ్రమ

కొన్ని వివరాలు

బొంబాయి, మార్చి 17

చేనేత పరిశ్రమకు కొన్ని లక్షలమంది ప్రజలకు జీవనాధారాన్ని కల్గిస్తుంది.

ఇది దేశప్రజలలో 25 శాతి వస్త్ర అవసరాలను తీర్చును.

1941లో 20 లక్షల మగ్గాలుండగా యప్పుడు 28 లక్షల మగ్గాలున్నవి.

చేనేతమగ్గాలు ప్రత్తిమగ్గాల తయారీలో ఎక్కువశ్రద్ధ వహించును. కొన్ని సిల్కు, ఉన్నబట్టల నేతలోకూడ పని చేయును.

ఒక మగ్గానికి 20 పౌనుల ప్రత్తి దారం కావాలి. మాసానికి 100 గజాల బట్ట తయారగును తయారయే గుడ్డ పరిమాణం పలచనగాఉంటే ఎక్కువ, దళసరిగా ఉంటే తక్కువ అగును. రోజుకు 8 గంటలు పనిచేస్తే మాసానికి 150 గజాలగుడ్డ తయారగును.

దేశంలోని ఫోతీలలో చాలభాగం చేనేతబట్ట వాడబడుతున్నది.

(యు.పి.ఐ)

మద్రాస్ రాష్ట్రంలో మద్య నిషేధం అమలు

సంతృప్తికరంగా లేదని వెల్లడి

మద్రాస్, మార్చి 17

మద్రాస్ రాష్ట్రంలోసంపూర్ణమద్యనిషేధాన్ని ప్రవేశపెట్టి దాదాపు ఐదు సంవత్సరాలయినా మద్యనిషేధచట్టం ఉల్లంఘన సేరాలు క్రమంగాతగ్గేబదులు హెచ్చుచున్నవి.

ఈరాష్ట్రంలో మద్యనిషేధం అమలుసుగూర్చి ప్లానింగుకమిషన్‌కు పంపుకొన్న నివేదికలో ఈ విషయం దాచకుండా స్పష్టంగా పేర్కొనబడినది.

ఈనివేదిక ననుసరించి సేరాలపెరుగుదలకు ప్రజల కారణాలు (1) సేరాలు చేయకుండా నిరోధించుటకు ప్రస్తుత శాసనంలోనినిబంధనలు తగినంత కట్టుదిట్టంగాలేవు

(2) సారాయి వాణిజ్యం నేడు ఎక్కువ రాబడి గల రహస్య వాణిజ్యంగా చెలామణి అవుతున్నది.

భారత రాజ్యాంగపు 47వ ఆర్టికలను అనుసరించి మద్యనిషేధాన్ని సమర్థవంతంగా అమలు జరుపాలనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎరిగి ఈ అవసరాన్ని పూర్తిచేయుటకు అవసరమైన శాసనాల చేయుటకు కృతనిశ్చయమై ఉన్నదని ఈ నివేదికలో తెలుపబడినది.

మద్యనిషేధ మంత్రి బి. పరమేశ్వరన్ అసెంబ్లీ ముందు ఈ నివేదికను ఉంచారు. (యు.పి.ఐ.)

పరిశ్రమ, కార్మిక బోర్డు

ద్విపక్ష సమావేశం ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 17

పరిశ్రమ, కార్మిక సబ్సిడీ పథకాలపై బోర్డు ఈక్రింది అంశాలను పరిశీలించడానికి ద్విపక్షనిపుణ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది.

1. అన్ని అంశాలలోను కార్మికులకు భాగస్వామ్యం 2. పారిశ్రామిక మేనేజిమెంట్లలో కార్మికుల సముచితసమావేశం 3. సమర్థత, క్రమశిక్షణ.

ఇక్కడి కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందఅధ్యక్షతలో రెండు రోజుల సమావేశం సమాప్తం చేసిన బోర్డు సమావేశం ఈబోర్డు ఉపయుక్తమైన సేవనుచేస్తుండటం వలన దీనిని కొనసాగించాలని అన్నారు.

బోర్డుపనులలో ఇకటి ద్వితీయపంచవర్షప్రణాళికకాలంలో కార్మిక-మేనేజిమెంటు సంబంధాలకు చెందిన సిద్ధాంతాలు విధానాలు ఏర్పాటు చేయుట. (యు. పి. ఐ.)

ఆఫ్రికా ఆసియా రాజ్యాల సభ

యు.ఎస్. కాంగ్రెస్ సభ్యుని విద్వేషం

వాషింగ్టన్, మార్చి 17

ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యానికిచెందిన ముప్పది రాజ్యాలు ప్రపంచ జనాభాలో సగంకన్నా ఎక్కువప్రజల ప్రాతినిధ్యంవహిస్తున్నవి- ఇండోనీషియాలోని బండుంగులో ఏప్రిల్ నెలలో సమావేశ మవుతున్నాయని అప్పుడు ఇతరవిషయాలతోపాటు యునైటెడ్ స్టేట్సుపై తమ విద్వేషాన్ని వెలిగక్కగలవని హెచ్.ఎస్.రాన్ నేడు పేర్కొన్నాడు.

ఇతను యు.ఎస్.అధ్యక్షులు నిర్మొహమాటంగా నిర్మాణాత్మకంగా చెప్పవలసినదేదో ఈ రాజ్యాలకు చెప్పివేయాలని అన్నాడు.

(యు. పి, ఐ.)

యాప్రాల్, చీప్రాల్ గ్రామాలు

సికింద్రాబాదు, మార్చి 17

బొల్లారంకు రెండుమైళ్ళ దూరంలోగల యాప్రాల్, చీప్రాల్ గ్రామస్థులు తమ గ్రామములలో ఇటీవలగా ప్రబలిన అసాంఘిక శక్తులను స్థానిక పోలీసువారు సరిగా అదుపు చేయగలుగడములేదని పోలీస్‌శాఖను నిందించుకొన్నారు.

అరుసురు వ్యక్తులు ద్వారికాది జె. బాలయ్య అను అతనిపై దౌర్జన్యాన్ని జరిపారని పోలీసులకు ఈ విషయం నివేదించుకొనబడినా ఎట్టిదర్యాప్తునుకొనబడలేదని చెప్పబడుతున్నది.

త్రిభువన్ రాజు భౌతికదేహం

ఢిల్లీకి స్విస్ విమానంలో తేబడుట

కొత్తఢిల్లీ, మార్చి 17

నేటి ఉదయం 8-30 గంటలకు స్విస్ ఎయిర్ లైన్స్ సూపర్ కాన్స్టలేషన్‌లో గతించిన నేపాల్ రాజు త్రిభువన్ భౌతికదేహం పాలం విమానాశ్రయానికి తేబడినది.

సూపర్ కాన్స్టలేషన్ నుండి ఈ మృతదేహం బి. ఎ. ఎఫ్. డకోటాలో ఉంచబడి ఖట్మండూకు తీసుకొనిపోబడినది.

త్రిభువన్ దేహాన్ని చూచుటకు ప్రధాని నెహ్రూ కేంద్రప్రభుత్వ మంత్రులు భారతదేశంలోని నేపాల్ రాయబారి రాయబారవర్గ ప్రతినిధులు ఢిల్లీలోని నేపాలీపౌరులు వచ్చారు. పలువురు సివిల్ మిలటరీ ఉద్యోగులు కూడా వచ్చారు. భారతాధ్యక్షునికి వారిసైనిక ఉపకార్యదర్శి ప్రాతినిధ్యం వహించారు-

జూరిచ్‌నుండి నేపాల్ రాజు కళేబరంతోటు ఇద్దరు రాణులు, నేపాల్ మూడవ యువరాజు బహుంద్ర అతని భార్య వచ్చారు. నిర్ణీతసమయంకన్నా రెండుగంటలు ఆలస్యంగా పాలం విమానాశ్రయానికి సూపర్ కాన్స్టలేషన్ వచ్చినది. నెహ్రూ మొదలగు రాజకుటుంబ సభ్యులవద్దకు వెళ్ళి తమ సంతాపసానుభూతులు తెలిపారు.

సూపర్ కాన్స్టలేషన్ నుండి త్రిభువన్ భౌతికకాయం 250 గజాల దూరంలోగల బి.ఎ.ఎఫ్. డకోటావద్దకు తీసుకొనిరాబడినది. భారత సైనిక విమానదళ రిజర్వుసైన్యంవారు వెయ్యిమంది రెండువైపులా నిలబడినారు. త్రిభువన్ దేహం పదినిముషాలపాటు అందరి దర్శనానికి ఉంచబడినది. ప్రధానినెహ్రూ కేంద్ర ప్రభుత్వ మంత్రులు దౌత్యవర్గాల ప్రతినిధులు పూలమాలలుంచారు త్రిభువన్ దేహంపై. భారతదేశానికి చిరపరిచితులయిన వీరి దేహాన్ని విమానం బయలుదేరే తుది నిముషంవరకు వేలమంది ప్రజలు వీక్షించి తుదిదర్శనాన్ని చేసుకొన్నారు. ఈ దృశ్యం హృదయ విదారకంగా కాన్పించినది.

ఇద్దరు రాణులు మూడవ యువరాజు అతనిభార్య మరొక బి-ఎ-ఎఫ్ విమానంలో వెళ్ళారు.

నేపాల్ ప్రభుత్వం మరియు నేపాల్ ప్రజలకు తమ సంతాపాన్ని తెలుపుటకు త్రిభువన్ అంత్యక్రియలలో పాల్గొనుటకు వేటిఉదయం భారతఅధ్యక్షునిపక్షానఒక అధికారబృందం మరొక బి.ఎ.ఎఫ్.డకోటాలో ఖట్మండూ వెళ్ళినది. ఈ అధికారబృందంలో గృహవనతిపనులు నరఫరాశాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రి ఎ. శ్రీచాందా, మేజర్ జనరల్ హెచ్.ఎం. మోహిత్, మేజర్ జనరల్ యదునాథసింగ్, కె.ఆర్. కృష్ణస్వామి కలరు.

కీర్తిశేషులయిన నేపాల్ రాజు జ్ఞాపకార్థం భారతప్రభుత్వ కార్యాలయాలు నేడు మూయబడినవి.

(యు-పి-ఐ)

కల్లోల సీతులనాటి తకావీ అప్పులు

మాఫీకొరకు ప్రభుత్వానికి మెమొరాండం

నల్లగొండ, మార్చి 17

1357-58 ఫసలీ తకావీలకాయాల మినహాయింపు వలసినదిగా నల్లగొండ జిల్లాయొక్క కొందరురైతులు రెవెన్యూ మంత్రి కొండా వెంకటరంగారెడ్డి గారికి మెమొరాండంనమర్పించుకొన్నట్లు తెలుస్తున్నది.

1357-58 ఫసలీలో తకావీకింద ఈ రైతులు ఎరువులుగా ఉపయోగించుకొనుటకు వేరుసెనగపిండిని ప్రభుత్వం నుండి పొందారు. కాని రజాకార్లు మరియు కమ్యూనిస్టుల చర్యలవల్ల ఆ సంవత్సరం వీరు పంటల పొందలేకపోయినారు తిరుగుబాటుదారులు ఈ పంటల నాశనంచేశారు. రైతులు తమ ఇండ్లు వాకిళ్ళనువదలి దూరప్రదేశాలకు కలదాచుకొనుటకు వెళ్ళవలసి వచ్చినది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ సంవత్సరపు భూమిశిస్తు వసూలుచేయుట ఆపివేయబడి తర్వాత రద్దుచేయబడినది. కాని ఈ సౌకర్యం తకావీఅప్పులకు ఇవ్వబడలేదు.

అందువల్ల ఈమెమొరాండంరైతుల పరిస్థితిని విచారించి అప్పటి తకావీ బకాయిల మాఫుచేయవలసినదిగా కోరుచున్నది. (ఎ-ఎన్-ఎస్)

శాసనసభ ప్రశ్నోత్తరాలు

హయిదరాబాద్, మార్చి 17

ప్రజారోగ్య, గ్రామీణ పునర్నిర్మాణశాఖలమంత్రి నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ నిన్న రాష్ట్రశాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రస్తుతం డిస్పెన్సరీలు కిరాయి భవనాలలోనున్నచోట్ల డిస్పెన్సరీలను నిర్మించే సంకల్పం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని అన్నారు. ఆర్థిక సౌలభ్యం కలిగిన వెంటనే ఈసూచన జరిగింది.

మంత్రి మరో ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలో 37 గ్రామ పునర్నిర్మాణ సంఘాలు 1951 గ్రామ పంచాయితీ చట్టంక్రింద గ్రామ పంచాయితీలుగా పనిచేయడానికి అధికారం ఇవ్వబడింది. ఈ సంఘాల ఆశయాలు ఆర్థిక సౌలభ్యం లేని కుటుంబ పరిమితుల్ని ఏకీకృతంచేసి మంచి వ్యవసాయ పరికరాల ద్వారా భూమి అభివృద్ధిని సాధించి, గ్రామాల ఆరోగ్యం ఇరిగేషన్ విద్యా మనోరంజక సౌకర్యాలను అభివృద్ధి చేయడం:

మంత్రి మరో ప్రశ్నకు జవాబిస్తూ కేంద్ర చేనేతసహకారసంఘం రిజిష్టరు అయిన 1952 జూన్ నుండి భాగంగా పనిచేసినట్లు చీఫ్ ఆడిటర్ నివేదించారన్నారు. ప్రాథమిక సంఘాలకునూలు సరఫరా చేయడానికి వాటికి వ్యవసాయ మార్కెటింగ్ అభివృద్ధి నిధి నుండి ఆర్థికశాఖనుండి అప్పులు మంజూరినుండి అప్పులు యివ్వబడుతాయి. హయిదరాబాద్ రాష్ట్ర సహకార బ్యాంక్ మరియు ఇండియన్ బ్యాంక్ నుండి రొఖ్కపు పరపతి సౌకర్యం కల్పించబడింది. 1953 జూన్‌లో డీకంట్రోలు ఫలితంగా సంఘం కొంత నష్టపోయింది.

డాక్టర కారుణ్యం!

భోపాల్, మార్చి 17

భోపాల్ శాసనసభలో నిన్న ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ గులాబ్‌చంద్ కటారియా మాట్లాడుచు 7 సంవత్సరాల బిడ్డను శరీరం తీవ్రంగా కాలిపోగా ఆసుపత్రికి తీసుకొనివచ్చినప్పుడు చికిత్స చేయ నిరాకరించిన ఫలితంగా ఆ శిశువు చనిపోవడాన్ని కళ్ళారా చూసినట్లు పేర్కొన్నారు. 22 మైళ్ళు ప్రయాణంచేసి ఆబిడ్డను స్థానిక జనరల్ ఆసుపత్రికి తీసుకొనిరాగా ఆబిడ్డ పరిస్థితిని చూసికూడ ప్రవేశాన్ని తిరస్కరించి స్త్రీల ఆసుపత్రికి పంపగా అక్కడా బిడ్డ గాయాలకు చనిపోయింది.

(యు-పి-ఐ)

కృష్ణమాచారిపై కృపలానీ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 17

ప్రజాసోషలిస్టునాయకుడు ఆచార్య కృపలాని లోకసభలో బడ్జెటుపై వసంగిస్తూ వాణిజ్యపరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి 'పెద్ద చిన్న పరిశ్రమల సహజీవనానికి చాల ఆశ్చర్యకరమైన ప్రతిపాదన చేశారు'అని చెప్పారు.

'ఆయన ఈ సూత్రాన్ని ప్రభుత్వంలోని తనఅధినేతనుండి పొందారు. సింహం, గొర్రెపిల్ల సింహపుపాట్టలో సహజీవనంసాగించే రామరాజ్యాన్ని స్థాపించాలని ఆయన కోరుకున్నారు.

'వాణిజ్య పరిశ్రమలమంత్రి రాజీనామా యిచ్చికూడ తిరిగి మనమధ్యకు వచ్చి ట్రెజరీబెంచిని అలంకరించడం నంతోషకరం.

"మంత్రుల రాజీనామా ఏదోవిధంగా అమలుకు వచ్చిన తరువాతగాని చక్కని పరిపాలనగల దేశాలలో ఆ వార్తలు పత్రికలకెక్కవు. ప్రధాని యింటిలోనో, ఈ రాజీనామా యివ్వగోరిన మంత్రి యింటినుండో కొంత రహస్యం బయటపడినట్లు తెలుస్తున్నది' అని కృపలాని అన్నారు. (యు పి.ఐ)

కాశ్మీర్ రాష్ట్ర పోస్టల్ ఉద్యోగులు

శ్రీనగర్, మార్చి 17

తాము అనుసరిస్తున్న చట్టబద్ధపద్ధతులు తమ కోర్కెలు ప్రభుత్వం అంగీకరించుటలో విజయాన్ని సాధింపలేకపోయిన ఇతర మార్గాల అనుసరింపగలమని కాశ్మీర్ రాష్ట్ర పోస్టు టెలిగ్రాఫ్స్ టెలిఫోన్ ఉద్యోగులు తెలుపుతున్నారు.

ఆవరేషన్ విక్టరీహిల్ అలవెన్సులు తమకు ఇవ్వబడటంలేనందున వీరు నిన్నటి దినం నిరశన దీక్షను బూనారు (ఎ-ఎన్-ఎస్)

సాంఘిక సంక్షేమ సాధన

రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల శాసనాలు

కొత్తఢిల్లీ, మార్చి 17

అస్పృశ్యత మలత్వాల నిర్మూలనకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనే చట్టబద్ధచర్యలు చాలా వరకు తోడ్పడగలవని వీటినహాయంతో కార్యకర్తలు సాంఘిక లోపాలను చాలా వరకు నిరసిద్ధవచ్చని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జగజీవన్‌రామ్ నేడు అభిప్రాయపడినారు.

ఢిల్లీ, పంజాబ్, పెప్సు, హిమాచల్ ప్రదేశ

ప్రభుత్వ ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన వివరముల ప్రకారం ఎలక్ట్రికల్ సూపర్వయిజర్ల, ఎలక్ట్రీషియన్ల, వైర్మెన్‌ల పరీక్ష లైసెన్సింగుబోర్డుచే జరుపబడగలదని ఇందుమూలంగా ప్రకటించబడుతున్నది.

ఎలక్ట్రికల్ సూపర్వయిజర్లు

థియరీ. 1955 ఏప్రిల్ 29 తేదీన ఉదయం 10 గం. లు మొదలు మధ్యాహ్నం 1 గంటవరకు హైద్రాబాదులోని సైఫాబాదులోని గవర్నమెంటు టెక్నికల్ కాలేజీలో.

వైవా వోసి. 1955 ఏప్రిల్ 29 తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి- హైద్రాబాదులో సైఫాబాదులోని గవర్నమెంటు టెక్నికల్ కాలేజీలో.

ఎలక్ట్రీషియన్లు

థియరీ 1955 ఏప్రిల్ 30 తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి హైద్రాబాదులో సైఫాబాదులోని గవర్నమెంటు టెక్నికల్ కాలేజీలో.

వైర్మెన్లు 1955 మే నెల 3, 4, 5, 6 తేదీలలో ఉదయం 8 గంటల మొదలు 12 గం॥ ల వరకు, మధ్యాహ్నం 1 గం॥ మొదలు సాయంత్రం 5 గం॥ లవరకు (అభ్యర్థులు ఏదైన ఒక రోజు మాత్రమే రెండు సిట్టింగులకు హాజరు కావలెను. హైద్రాబాదులో బుల్లేపల్లిలోని సెంట్రల్ క్రాఫ్ట్స్ ఇన్‌స్టిట్యూటులో.

వివిధ పరీక్షల ఫీజు ఈ దిగువవిధంగా ఉంటుంది -

ఎలక్ట్రికల్ సూపర్వయిజర్ల పరీక్ష	...	కల్దారు రూ. 30 లు
ఎలక్ట్రీషియన్ల పరీక్ష	...	,, ,, 20 లు
వైర్మెన్‌ల పరీక్ష	...	,, ,, 10 లు

పై పరీక్షలలో ఏ పరీక్షకైనా కూర్చొనదలచిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీతఫారములపై వ్రాసి పంపవలెను. నిర్ణీతఫారములు ఈ క్రింద నంతకము చేసినవారి కార్యాలయమునుంచి కార్యాలయం పనిచేసే దినములలో ఫారం ఒకటికి హాలీ 8 అణాలు చొప్పున పొందవచ్చును. దరఖాస్తులన్నీ ఈ క్రింద నంతకం చేసినవారి కార్యాలయానికి 1955 ఏప్రిల్ 15 తేదీ లోపుగా చేరవలెను. ఆ తరువాత చేరేదరఖాస్తులు లేదా అసంపూర్ణంగా వచ్చిన దరఖాస్తులు ఏ కారణములు చూపకుండానే నిరాకరింపబడగలవు.

(సం.) ఆర్. యల్. కిషన్,
చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు టు గవర్నమెంటు అండ్ సెక్రటరీ,
లైసన్సింగ్ బోర్డు.

నేటి రాత్రి నేటి రాత్రి

7 వ సంయుక్త వారం

సైగల్ ఆర్ట్ ప్రొడక్షన్స్

"రైల్వే ప్లాట్ ఫారమ్"

తారలు - నళినీజయవంత్, శీలరమణి, జానివాల్కర్,

ప్యాలెస్ — హైదరాబాద్.

నేడు 3 ఆటలు.- 3-30, 6-30, 9-30 గం॥.

(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ ద్వారా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

4 వ మహత్తర వారం

'అతను యెవరు?'

(తెలుగు)

ప్యారడైజ్ --- సికింద్రాబాదు.

[Trupix] ఫ్రమియా రిలీజ్.

దంపతులైన సోదరీ సోదరులు

దురదృష్టవంతురాలి కథనం

హరిపోర్డు, మార్చి 17

ఒకేతల్లి, ఒకేతండ్రికి జన్మించినఇరువురు సోదరీ సోదరులు అవివేకం తెలియక వివాహంచేసొని యిరువురు పిల్లల్ని కూడా కనినవిషాదగాథ యిటీవల తెలియవచ్చింది.

మార్గరెట్ అన్నీహుగ్స్ (24) అనే ఈయువతి ఈవిషాదగాథ చెల్లడిఅయిన తరువాత కార్పొరల్ డోనాల్డ్ అండర్సన్ (23) అనేవానిని వివాహంచేసుకోవడానికి అంగీకరించింది.

"సండే విక్టోరియల్" పత్రికలో ఒక వ్యాసంరాస్తూఆమె ఈవిషాదసంఘటన జరిగిన విధానాన్ని వివరించింది.

"మరెవ్వరూ యిట్టివిషాదపరిస్థితికి లోనుగాకుండా ఉండడానికి నాపూర్తి కథన చేర్కొంటున్నాను" అని ఆమె వ్రాసింది.

ఈసోదరీ సోదరుల తల్లిచనిపోవడంతో సోదరుడు గాబ్రీహుగ్స్ ఒక అనాథ గృహంలో చేర్చబడటం సోదరిని ప్లాన్‌హాండంవకులు పెంపకానికి తీసుకొనడం జరిగింది. చాలాసంవత్సరాల తరువాత వారిరువురూ ఒక డాన్సులో కలుసుకొని పరస్పరం ప్రేమించుకొని 1952 సెప్టెంబరు 13 వ తేదీన వివాహం చేసుకొన్నారు. ఆతరువాత రాబర్టు, మైఖేల్ అను యిరువురుకొడుకులు కలిగారు. వారు చాలా ఆరోగ్యంగా ఉన్నారు.

మిసెస్ నాన్‌పోవల్ అనే ఆమె ఆతరువాత మార్గరేట్ భర్త పేరు తెలుసుకొని అది మీకుటుంబనామమే అని తెలుపగా వారు రిజిస్ట్రార్ వద్దకుపోయి భార్యాభర్తలిరువురూ ఒకే తండ్రికొకే తల్లికి జన్మించినవారనే రహస్యాన్ని తెలుసుకొన్నారు.

ఈవార్త విన్నవెంటనే గాబ్రీహుగ్స్ ఎక్కడకో వెళ్లిపోయాడు. ఆతరువాత రెండుసార్లు మాత్రం మార్గరేటుకనిపించాడు.

"నేను ఈ ప్రపంచమంతటిలోదురదృష్టవంతురాలను" అని మార్గరేటు పోతున్నది.

శ్రీధేబర్ రాక

దర్భంగాకుప్రెసిడెంట్ ప్రసాద్ రాక

పాట్నా, మార్చి 17

కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీయు. ఎన్. ఢేబర్ 20 వ తేదీన యక్కడికివస్తున్నారు. ఆయన 21 వ తేదీన సాయంత్రం రైలుకు బయలుదేరి కలకత్తావెడుతారు.

ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ మార్చి 22 వ తేదీ ఉదయం 11-30 గంటలకు విమానంలో దర్భంగాకు వస్తారని తెలుస్తున్నది. ఆయననమూర్తకు వెళ్ళి మార్చి 23 వ తేదీన దర్భంగాకు తిరిగివస్తారు. మార్చి 24 వ తేదీనవిమానంలో ఒరిస్సా వెడుతారు.

చెరుకురవాణాఅభివృద్ధి

చెరకు అభివృద్ధి, రవాణాసౌకర్యాలను కల్పించడానికై దక్షిణబీహారు చక్కెరమిల్లులకు బీహారు ప్రభుత్వం 9 లక్షల అప్పును మంజూరుచేసింది.

పత్రికాసంపాదకునికి సన్మానం

హైద్రాబాదు మున్నూరుకాపు సంఘంచే

హయిద్రాబాదు, మార్చి 17

"షోలాపూర్ సమాచార్" పత్రికా సంపాదకుడు శ్రీ బాబూరావు జక్కర్‌కు హయిద్రాబాదు రాష్ట్ర మున్నూరుకాపు సంఘం నిన్న సన్మానముచేసింది.

షోలాపూర్‌లోని భారత సేవక సమాజ కన్వీనర్ అయిన శ్రీ జక్కర్ నాగపూర్ సమావేశానికి హాజరై షోలాపూర్‌కు వెడుతూ హయిద్రాబాదులోనిలిచినప్పుడు ఆయనకు ఈ సన్మానం జరిగింది. శ్రీ జక్కర్ హయిద్రాబాదులోని వెనకబడిన తరగతులను గురించి పరిశీలించారు. ఆయన నాగపూర్, షోలాపూర్, పూనా, బొంబాయి నగరాలలోని ఆంధ్రపరిస్థితుల్ని వివరించారు.

అఖిల హయిద్రాబాదు మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు శ్రీ బొజ్జం నర్సింహులు ఈ సన్మానాన్ని ఏర్పాటు చేశారు.

హైద్రాబాద్‌లో అభివృద్ధి బ్లాకులు

1954 లో రు. 48.32 లక్షలు

ఖర్చయినట్లు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 16

లోక్‌సభలో నేడు ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీఎస్.ఎన్ మిశ్రా శ్రీకృష్ణ మాచార్య జోషి (హైద్రాబాద్) అడిగిన ప్రశ్నకుసమాధానంచెబుతూ1954 లోహయిద్రాబాదురాష్ట్రంలోకమ్యూనిటీ ప్రాజక్టులు, జాతీయనిస్తరణ సర్వీసుబ్లాకులకై రు. 48. 32 లక్షలుఖర్చయినదన్నారు. 1952-53 మరియు 1953-54 కాలంలోని సంవత్సరాలలో ప్రాజక్టులు, బ్లాకులవిషయమై మూడు సంవత్సరాల కార్యక్రమానికి రు.260.18 లక్షల అవకాశం కల్పించబడినట్లు ఆయనన్నారు.

రాష్ట్ర ప్రభుత్వచేతక్రింద తేఖర్చు ఆధారపడి వుంటుందని ఉపమంత్రి అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రతిపక్షంగా ఉండాలి

ఆంధ్ర ప్రజల తీర్పుపై పార్టీ వ్యాఖ్యానం

విజయవాడ, మార్చి 16

ఆంధ్రలోని మధ్యతరగతి, తెలివైన ప్రజలు కమ్యూనిస్టు పార్టీ ప్రతిపక్షంలోనేవుండి కాంగ్రెసు తప్పుడుమార్గాన నడవకుండా నిరోధించాలని కోరుకూడానికి అధికారం అప్పగించడానికి యిచ్చగించలేదని ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ అంగీకరించింది.

ఎన్నికలలో పార్టీఓటుమీపై ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ చర్చలుజరిపి ఒక పత్రికటనను జారీచేస్తూ ఆంధ్ర మంత్రివర్గ పతనానంతరం ప్రజలుచూపినఉత్సాహం. కమ్యూనిస్టు పార్టీపట్ల వారు కనబరచిన ఆదరం చూసి కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రజలు ఎన్నుకొన్నట్లు పార్టీ భావించింది. 100 నియోజకవర్గాలలో 55 శాతి ప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థుల్ని బలపరిచారని పార్టీ పేర్కొన్నది.

భూస్వాముల జులీలతత్వం వలన ఓటర్లు మారుత్రోవన పడిపోయారని బీదప్రజల హృదయాలు తమవైన, ఓట్లు వ్యతిరేకంగానూపడినవని కమ్యూనిస్టుపార్టీ పేర్కొన్నది.

కాంగ్రెసు పత్రికలు కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేసినట్లు పార్టీ ఆరోపించినది.

(యు- పి- ఐ)

భౌతిక భూగోళ పరిశోధనలు

వాషింగ్టన్, మార్చి17

1957జులైమాసంనుంచీ ప్రారంభం కానున్న, భౌతిక సంవత్సరంలో 38 దేశాలు పరస్పరం సహకరించుకొనుటకు నాయనీ, ఈకారణంగా సూర్యుడు, చంద్రుడు, గాలిని గురించిన విజ్ఞానం ఎంతో అభివృద్ధిచెందవచ్చుననీ, అమెరికా భౌతికశాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు, ఉత్తరదక్షిణ ధ్రువాల వద్ద, భూమధ్య రేఖ, కర్కటరేఖ, మకరరేఖలవద్ద పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. ఈపరిశోధనాఫలితాలు విమానయానానికి ఎంతో ఉపయోగపడుతాయని అమెరికా వాతావరణ శాస్త్రజ్ఞులుజాతీయసమితి సమావేశంలో హేరీ పిక్సలర్ అన్నారు.

డా॥ ఖరేకు అనారోగ్యం

న్యూఢిల్లీ. మార్చి 16

డా॥ ఎన్, వి. ఖరె, ఎం.పి.పార్లమెంటులో బడ్జెటుపై ప్రసంగించిన తరువాత ఆకస్మాత్తుగా గుండెజబ్బుకు లోనయ్యారు. ఆయనను ఆసుపత్రిలో చేర్చగా ఆక్సిజన్ ఎక్కించి చికిత్సచేస్తున్నారు.

పరిస్థితి బాగుపడుచున్నది.

నాగపూర్‌లో నిర్బంధోచిత విద్య

నాగపూర్, మార్చి 17

నాగపూర్ నగర ప్రాంగణాలలో నివసించే పిల్లలకు వచ్చే ఆర్థిక సంవత్సరమునుండి నిర్బంధోచిత విద్య ప్రవేశపెట్టడం జరుగుతుందని కార్పొరేషన్ స్థాయీసంఘ అధ్యక్షుడు శ్రీ వి. పై. భాస్కర్ ప్రకటించారు.

వైద్య విద్యపై ప్రముఖుల గోష్ఠి

న్యూఢిల్లీ, మార్చి 17

ఢిల్లీ విశ్వవిద్యాలయంవైద్యశాస్త్ర ఫాకల్టీవారి ఆధ్వర్యాన న్యూఢిల్లీలో వైద్యవిద్యపై గోష్ఠి జరిగింది. కేంద్ర ఆరోగ్య శాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అధ్యక్షత వహించారు. ఈ గోష్ఠిలో విదేశాలనుంచెందిన ప్రసిద్ధ వైద్యవిద్యాధికారులు కూడా పాల్గొన్నారు. వీరిలో ఇంగ్లండులోని రాయల్ కాలేజి ఆఫ్ నర్సింగ్‌కు యిదివరకు అధ్యక్షురాలుగా పనిచేసిన నర్సెసిల్ వేకిలీ, కొలంబో ప్రణాళికక్రింద ప్రస్తుతం మన దేశంలోవున్న వైద్యవిద్యాధికారుల బృందంలోని డాక్టర్ హారాల్డు సి ఎడ్వర్డ్సు డాక్టర్ ఎమ్. ఎల్. రోజెన్‌హీమ్, డాక్టర్ రాబర్టు జె. కెల్లర్, డాక్టర్ స్టాన్లీ ఎ. మెనన్, డాక్టర్ ఎమ్. సి. కాల్భర్‌లువున్నారు,

దేశంలో ఆరోగ్య కార్యక్రమాలను అమలు జరుపడానికి యెంతో మంది వైద్యులు అవసరమని ప్రస్తుతం వైద్యవిద్య విషయంలో దేశం యెదుర్కొంటున్న ప్రధాన సమస్య యిదే అనీ, అయితే వైద్యుల సంఖ్యను వృద్ధి చేసే కృషిలో వైద్య విద్యావమాణాలు దిగజారిపోకుండా శ్రద్ధవహించవలసి వుందనీ శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అన్నారు. ఈచర్చల ఫలితంగా లభ్యమయ్యే అమూల్య సూచనలు నూతన వైద్య విద్యావిధానాన్ని రచించడంలో తోడ్పడగలవనీ కూడా ఆమెఅన్నారు.

"ఉన్నతమైన పాఠ్యాంశా భావంతో వైద్యులను సమాజానికి యిస్తోధికంగాఉపయుక్తం కావాలి. విధి నిర్వహణలో అత్యధికశక్తి సామర్థ్యాలను ప్రదర్శించాలి." ఇదే యీగోష్ఠిలో వివిధఉపన్యాసకులు చేసిన ప్రధాన సూచనల యేకైక లక్ష్యం, వైద్య విద్యాతరగతులలో ప్రవేశించ గోరే విద్యార్థులకు విద్య, శీలం, సమర్థత, వైద్యవిద్యకు పూర్వం నేర్చుకోవలసిన జీవ, భౌతిక, రసాయనశాస్త్రాలతోపరిచయంఅవసరమని డాక్టర్ ఎడ్వర్డ్సు వక్కాణించారు. సంస్కృతి, ఇతిహాసాది విషయాల పరిచయం కూడా అవసరమని లేఫ్టినెంటు కర్నల్ అమీర్‌చంద్ అన్నారు. ప్రవేశపరీక్ష అవసరంలేదనీ, అయితే వైద్యంలో ప్రత్యేక ఉత్సుకత చూపని విద్యార్థులను మొదటియేడాది పూర్తికాగానే విలయంచుపంపివేయాలనీ ఆయన సూచించారు క్లినికల్ విద్యకు పూర్వం బోధించే విషయాలను క్లినికల్‌విద్య నేర్చుకునే టప్పుడుకూడా బోధించాలని, డా॥ ఆర్. విశ్వనాథన్ వక్కాణించారు. శరీరధర్మ, శరీర నిర్మాణ శాస్త్రాలూ, బయోకెమిస్ట్రీ యింకా అవసరమైన తదితర శాస్త్రాల ప్రసాదులపైనే క్లినికల్ విద్యలోని ప్రత్యేక విషయాలను బోధించడం జరగాలనీ ఆయన సూచించారు. ఈ విధమైన విద్యను బోధించడంలో అధ్యాపకులందరూ సహకరించవలసి వుందనికూడా ఆయన అన్నారు.

డిగ్రీకోర్సు తర్వాతి కాలంలోనే తీవ్రంగా పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించినా, డిగ్రీతీసుకు నేముందు కాలంలోనే విద్యార్థులలో శాస్త్రీయభావం శాస్త్ర పరిశోధనలలో ఆసక్తీ, అభిరుచులు జనింప జేయాలని ప్రొఫెసర్ రోజెన్‌హైమ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో శాస్త్రపరిశోధకులుగా రాణించగల విద్యార్థులను అండర్ గ్రాడ్యుయేట్ కాలంలోనే గుర్తించవచ్చుననీ, వారికి ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలనీ భారతవైద్య పరిశోధకసంస్థ కార్యదర్శి డా॥ సి. జె పండిట్ చెప్పారు. అండర్ గ్రాడ్యుయేట్ తరగతులలోనే విద్యార్థులు పరిశోధన రంగంలో కృషి చేయగలరని లేడి హార్డింజి మెడికల్ కాలేజి ప్రిన్సిపాలు డా॥ బిర్షుభావించారు.

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులో ఆరోగ్యరక్షణను గురించినవిద్య, సామాజిక వైద్యవిద్య ప్రముఖ పాత్రను నిర్వహిస్తాయనీ, పూర్తికోర్సులో ఒక వందనుంచి రెండు వందల గంటలవరకూ యీ విషయాల బోధనకు కేటాయించాలనీ, గ్రామీణ ప్రాంతాలే ప్రధానంగాగల ఇండియా లాంటి దేశంలో గ్రామీణులతో విద్యార్థులు సంబంధాలు కలిగి వుండాలనీ డా॥బాల్భర్ పేర్కొన్నారు. ఆరోగ్య రక్షణను గురించిన విద్యకు ప్రతికళాశాలలోనూ ప్రత్యేక శాఖ వుండాలనీ అవి గ్రామీణకేంద్రాలతో అనుబంధించి వుండాలనీ లెఫ్టినెంట్ కర్నల్ సి. కె. లక్ష్మణన్ సూచించారు. ప్రజారోగ్య అధికారులఅజమాయిషీలో విద్యార్థులు తమ విద్యాకాలంలో బయటకూడా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజారోగ్యసమస్యలను నిర్వచించడంలోనూ, వాటికి పరిష్కారాలు సూచించడం లోనూ సంఖ్యా శాస్త్రంలో శిక్షణఅవసరమని చెబుతూ డా॥ కె. సి. కె యి. రాజా, పునర్వ్యవస్థీకరణ జరిపినప్పుడు సెకండరీ విద్యావిధానంలో వైద్య విద్యార్థులు సంఖ్యా శాస్త్రాన్ని అభ్యసించడానికిగాను అవసరమైన గణిత శాస్త్రాన్ని చేర్చాలని సూచించారు.

భౌతిక, మానసిక వ్యాధుల తుల్యతగల సంబంధాన్ని గుర్తించి, వ్యక్తితో కన్న, సమాజ పరిసరాలతోనే వైద్య విద్య యెక్కువగా సంబంధంకలిగిఉందనీ తెలుసుకునేందుకుగాను అండర్ గ్రాడ్యుయేట్ కాలంలోనే విద్యార్థులకు అతి చికిత్సను గురించిన విద్యను బోధించాలని డా॥ రోజెన్ హైమ్ వక్కాణించారు.

పరీక్షలనుగురించి ప్రస్తావిస్తూ, అవి పరిమితమే అయినా, వాటికి సరియైన ప్రత్యామ్నాయం మరొకటి ఊహించడం కష్టసాధ్యమని డాక్టర్ ఎడ్వర్డ్సు అన్నారు. విద్యార్థిని పరీక్షించేవాడుగా కాక, సహాయకుడుగా మాత్రమే అధ్యాపకుడు యెక్కువగా పనిచేయాలనీ, సరిగా తయారుచేసిన 'విద్యార్థులపురోగతి నివేదిక'లు మార్కులు వేయడంలో ఉపయుక్తం కాగలవనీ ఆయన చెప్పారు. లేడీ హార్డింజ్ కాలేజికి చెందిన కుమారి రాజన్ యీ సూచనను బలపరుస్తూ, మొత్తం మార్కులలో నగరసూత్రమే పరీక్షలకు కేటాయించి, మిగిలిన నగమూ విద్యార్థిఅనుదినమూ చేసే కృషిని గురించిన నివేదికలకు కేటాయించాలని మరో సూచన చేశారు.

ప్రత్యేక విషయాల బోధనను గురించికూడా యీప్రముఖులు చర్చించారు. శస్త్రచికిత్సకు చెందిన ప్రత్యేక విషయాల బోధన పోస్టు గ్రాడ్యుయేటుదశకు చెందినదే అయినా, అండర్ గ్రాడ్యుయేటుదశలో విద్యార్థికి ఆరునెలల పాటు శస్త్ర శాస్త్ర సూత్రాలలో శిక్షణ యివ్వాలని సర్ నెవిల్ వేకిలీ అన్నారు. ఉపన్యాసాలువినడం కంటె వైద్యంలో అనుభవమే ముఖ్యమైనదంటూ, హానూనర్జన్ల కాలపరిమితిని మూడునెలలనుంచి ఆరునెలల వరకూ పొడిగించాలని డా॥ ఎమ్. చౌదరి చెప్పారు.

ఉపన్యాస మందిరంలోకన్నా, ఆసుపత్రిలో రోగులప్రక్కన, విద్యార్థులు యెక్కువ భాగం నేర్చుకుంటారనీ, అందుచేత కోర్సు పూర్తికాగానే, ప్రతి గ్రాడ్యుయెటూ కొంతకాలం పాటు ప్రాక్టీసుచేస్తున్న ఒక డాక్టరు వద్ద ఎప్రెంటిస్‌గా పనిచేయాలనీ డా॥ రోజెన్‌హైమ్ అన్నారు. శవ పరీక్షకు సంబంధించిన విద్యాబోధనకు ఇండియాలో సౌకర్యాలు చాలవని ఆయన భావించారు. ఈ విషయంలో ఆయనతో యేకీభవిస్తూ, యీ రంగంలో సౌకర్యాలను వృద్ధిచేయడానికి శాసనాలద్వారా చర్యలు తీసుకోవాలని డా॥ థండా అన్నారు. ఈ సూచనను పరిశీలిస్తానని శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ వాగ్దానంచేశారు. అండర్ గ్రాడ్యుయేటుకోర్సులో అనాస్థీసియాను గురించి కూడా కొంతవరకు బోధించాలని డా॥ మేనన్ అన్నారు. ఇక, వైద్యవిద్యా కోర్సులో అబ్స్టెట్రిక్సు, గైనకాలజీ, డొమిసిలరీ మిడ్‌వైఫరీలస్థానాన్ని గురించి చర్చిస్తూ, యీ విషయాలను సూక్ష్మంగా పోస్టు గ్రాడ్యుయేటుదశలోనే బోధించాలనీ, అయితే అండర్ గ్రాడ్యుయేటువిద్యార్థికొన్ని అస్వాభావికాలనూ, విపరీతాలను గుర్తించ సమర్థుడై వుండాలనీ డా॥ కెల్లర్ వివరించారు. సామాజిక వైద్యంలో గురుతర బాధ్యతలను తెలుసుకునేందుకుచూలాబుతా, బాలింతలా, క్లినిక్కులే విద్యార్థులకు ఆదర్శస్థానాలని డా॥ పి. మాల్కానీ పేర్కొన్నారు.

వాడేయ్యేవ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి

వెంకటేశం కమీషన్ ఏజంటు

(కల్దారు గేట్లు)

హైదరాబాద్ 17-3-1955

120 శేర్ల వల్లాకొక్కంటికి

వరి	120-0-0 150-0-0
తెనుకు	24-0-0 26-5-0
కొత్తపియ్యం	35-0-0 37-0-0
సింబల్లు	36-0-0 38-0-0
సాంబల్లుకొత్తది	37-0-0 39-8-0
సాంబల్లు	48-0-0 54-0-0
నూకలు	22-0-0 25-0-0
గొట్టె పియ్యం	33-0-0 33-8-0
కందులు పెద్దవి	23-8-0 25-5-0
కందులుచిన్నవి	20-8-0 21-5-0
మినుములు	33-0-0 37-5-0
లంకలు	22-0-0 22-8-0
పెసలు	23-0-0 23-9-0
ఉలవలు	13 8-0 14-0-0
శెల్లం	27-0-0 32-0-0
శెల్లకొన్నలు	19-8-0 22-8-0
మిరప కాయలు	100-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొత్తది	5-0-0 8-8-0
చింతపండు	28-0-0 33-8-0
జీలకర్రలు	20-6-0
తెల్లజీలకర్రలు	53-0-0 60-0-0
ఇలాటిసలుకుచిన్నది(నం॥1కి)	32-4-0
బోధన్ కక్కరి (నం॥1కి)	83-4-0
ఆముదాలు	24-3-0
పెద్దకందిపప్పు	33-0-0 34-0-0
చిన్న కందిపప్పు	29-0-0 30-0-0
శనగపప్పు	31-0-0 31-8-0
పెసరపప్పు	38-0-0 38-0-0
మినుపపప్పు	53-0-0 54-0-0
లంకపిండి	31-0-0

16 శేర్ల తూణుము

పనియాలు	7-0-0 8-2-0
మెంతులు	8-0-0 7-8-0
సోంపు	3-8-0 4-0-0

12 శేర్ల తూణుము

అల్లం	7-0-0 6-8-0
యాల్లిగడ్డ	2-8-0 3-4-0
పల్కూరాకు	9-4-0 9-4-0

40 శేర్ల తూణుము

నెయ్యి	100-0-0 110-0-0

ఈ ప్రకారము ఈరోజు అమ్మిన ధరలు వ్రాయబడినాయి. గిట్టినధరలు పలవచ్చును. తెప్పించుకోవచ్చును

జపాను పద్ధతి వరిసేద్యం

1,27,898 ఎకరాలభూమిలో లేబడిందని మంత్రి చెన్నారెడ్డి

హయిద్రాబాద్, మార్చి 17

రాష్ట్ర వ్యవసాయ ప్లానింగ్ శాఖల మంత్రి డా॥ఎం.చెన్నారెడ్డిగారు రాష్ట్రములో జపానుపద్ధతివరిసేద్యశతృతీయ వార్షికోత్సవ సందర్భంలోరేడియోలో బ్రాడ్‌కాస్టుచేస్తూ 1955 సంవత్సరములో రాష్ట్రానికి కేటాయించబడిన 50,000 ఎకరాలనుమించి 1,27,898 ఎకరాలభూమిని జపాను పద్ధతివరిసేద్యంక్రిందికితీసుకొని సాగడంద్వారా రాష్ట్రంలోని బియ్యపు అవసరాల విషయమై స్వయం సమృద్ధిసాధించబడిందని అన్నారు.

"జపానుపద్ధతి వరిసేద్యానికి అత్యవసరమైన ఎరువుల్ని కొనడానికిన్నటి వరకు ఉత్సాహంచూపిన రైతులు యిప్పుడు వెనుకంజవేస్తున్నారు.

"మాఉత్పత్తికితగు ప్రతిఫలంలభించనప్పుడు ఎరువుల్ని కొనడానికి ఎక్కడనుండి ధనాన్ని తెస్తాము"అని రైతు చేసే ప్రశ్న ఒకటుంది. దీనికినమూధానంసేద్యపద్ధతులనుమర్థతగ్గకుండా ఉత్పత్తిఖర్చును తగ్గించడంలోవుంది.

జపాను పద్ధతి చెరకు సేద్యానికి విస్తరింపబడినదని, ఈసంవత్సరం80,000 ఎకరాల చెరకు పంటభూమిలోను 20,000 ఎకరాలు దీనిక్రిందకు గొనిరాబడినవని అన్నారు. తావద్ధతిని గోధుమ మొన్న తదితర ఆహార పంటలకు కూడా విస్తరింపజేయాలని ఆయనన్నారు

ప్రభుత్వం ఈసంవత్సరం రైతుల అవసరాలకుగాను 25,000 టన్నుల వరి మిశ్రమ ఎరువు, 9000 టన్నుల అమ్మోనియం సల్ఫేట్,2900 టన్నుల సూపర్ సల్ఫేట్‌లను సరఫరాచేస్తుందనీ ఆయనన్నారు.

(యు.పి.ఐ.)

మైసూర్‌కు ఆంధ్రపోలీసులు

ప్రభుత్వ పరిశీలన

బెంగుళూరు, [redacted]

మైసూరుకు మహిళా [redacted] నియమించే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తుందని హోంమంత్రి శ్రీ సిద్ధవీరప్ప నేడు మైసూరు అసెంబ్లీలో చెప్పారు.

ది సిర్పూర్ పేపర్ మిల్సు లిమిటెడ్

ప్రకటన

పై కంపెనీ షేర్‌హోల్డర్లందరకు యిందుమూలకముగా తెలియపరచడమేమనగా 15-3-1955 తేదీన జరిగిన కంపెనీ యొక్క అసాధారణ సమావేశమందు, కంపెనీ ప్రిఫరెన్సు షేర్లు జారీచేసి కంపెనీ మూలధనము పెంపొందించుటకు ఒక ప్రత్యేక తీర్మానము ఉపక్రమించబడినది.

1955 సం॥ మార్చి 31 వ తేదీన కంపెనీ రిజిస్టరులో నమోదు కాబడిన షేరుహోల్డర్లు అందరున్నూ, 1955 సం॥ మార్చి 31 వ తేదీన లేక అంతకుముందు ఎవరిపేరనైతే ట్రాన్స్‌ఫరు చేయవలసినదిగా ట్రాన్స్‌ఫర్లు పెట్టుకున్నారో అట్టి ట్రాన్స్‌ఫరీలున్నూ, కంపెనీయొక్క ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారము అట్టిట్రాన్స్‌ఫర్లు అంగీకరింపబడిన యెడల ఇండియన్ కంపెనీల ఆక్టుయొక్క 105 [బి] సెక్షన్ ప్రకారము, క్రొత్తగా యివ్వబడు ప్రిఫరెన్స్ షేరులకు పైన చెప్పబడిన షేరుహోల్డర్లు ట్రాన్స్‌ఫరీలు కూడ అర్హులు. కంపెనీ షేరు ట్రాన్స్‌ఫరు పుస్తకములు 1-4-1955 తేదీనుండి 7-4-1955 తేదీ వరకు (రెండు రోజులు కలిసి) మూసియుండును.

బోర్డువారి ఆజ్ఞానుసారము

బిర్లా బ్రదర్స్ లిమిటెడ్

మేనేజింగ్ ఏజంట్లు.

10 వ సంయుక్త వారం.

రాగిణి చిత్రాస్

'అర్ధాంగి'

(తెలుగు)

దర్శకత్వం:- పి. పుల్లయ్య.

సావిత్రి, నాగేశ్వరరావు, శాంతకుమారి, కుటుంబరావు.

సాగర్ రాజేశ్వర్

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

Cima. రాజశ్రీ రిలీజ్.

ఇండియాలోనే పెద్ద పెట్రోల్ శుద్ధి కర్మాగారం

ఉత్పత్తిని ప్రారంభించిన బర్మాషెల్ రిఫైనరీ వివరాలు

భారతదేశం పెట్రోలు శుద్ధికర్మాగార చరిత్రలో మార్చి 17వ తేదీ అతిముఖ్యమైనది. ఈరోజునాడే బొంబాయిలోని ట్రాంబేలోగల బర్మాషెల్ రిఫైనరీకి భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తున్నారు.

ట్రాంబేలోనే స్టాన్‌వాక్ రిఫయినరీ కూడావుంది. అయితేనేం భారతదేశమంతటికీ బర్మాషెల్ రిఫయినరీయే పెద్దది. రెండు సంవత్సరాలక్రితం మనుష్య సంచారంలేక బంజరుభూమిగానున్న ట్రాంబే ప్రాంతంలో చక్కని పట్టణం వెలిసింది. రెండు నూతన పెట్రోలుశుద్ధి కర్మాగారాలను కలిగియున్న ట్రాంబేకు భారతదేశంలో యిప్పుడు అద్వితీయమైన స్థానం ఏర్పడింది. భారతదేశపుతొలి పెట్రోలు శుద్ధి కర్మాగారం స్టాన్‌వాక్ రిఫయినరీ కొన్ని మాసాల క్రితం ఉత్పత్తిని ప్రారంభించే యున్నది. ఈ రెండవ కర్మాగారం యిప్పుడు ప్రారంభం కావడంతో చక్కని ఇంజనీరింగ్ ఆకారాలతో శోభాతీరంగా కనపించే ప్రదేశం ఏర్పడింది. వెండివలె మెరిసే యీ యంత్రాగారాల భాగాలు పైన మేఘాలచే కప్పబడి చూడముచ్చటగా వుంటాయి.

ఆర్థిక భద్రత

దేశపు పారిశ్రామికీకరణాన్ని పెంపొందించడానికి లేక ఆర్థిక భద్రతను సాధించడానికి పెట్రోలియం పరిశ్రమ అవసరం చాలా ముఖ్యమైనదని వేరుగా చెప్పనవసరంలేదు. ఈ పవర్ ఉత్పత్తి పరిశ్రమవలన కార్లు, లారీలు, రైళ్ళు, ఓడలు, విమానాల సంఖ్య పెరగడానికి అవకాశంవుంది. పారిశ్రామికీకరణం, రవాణా సౌకర్యాలను పెంపొందించడానికి ప్రణాళికలు అమలుపరుస్తున్న ప్రస్తుత కాలంలో పెట్రోలు ఉత్పత్తుల గిరాకీ ఎక్కువగా వుంటుంది.

రిఫైనరీ ఉరవ

1957 నాటికి భారతదేశ పెట్రోలు అవసరాలలో సూమారు 80 పాళ్ళు బర్మాషెల్, స్టాన్‌వాక్ మరియు విశాఖపట్నంలో నెలకొల్పబడే మూడవ రిఫైనరీవలన తీరుతవి. మూడవ రిఫయినరీ నిర్మాణం తూర్పుతీరంలో కాల్‌టెక్స్ (ఇండియా) లిమిటెడ్ వారిచే త్వరలో ప్రారంభమవుతుంది.

మొదటి రెండు రిఫయినరీలు సంవత్సరానికి 8,100,000 టన్నుల పెట్రోలును ఉత్పత్తిచేస్తారు. బర్మాషెల్ రిఫయినరీ భారతదేశంలోకెల్ల పెద్దది. గాన ఈ రెంటిలోను 2/3 వంతులు, మొత్తం 3 రిఫయినరీలలో 50 శాతి పెట్రోలును ఉత్పత్తి చేస్తుంది.

ఖర్చు

ట్రాంబే పెట్రోలునగరాన్ని నిర్మించడానికి దాదాపు 30 కోట్ల రూపాయల ఖర్చయింది. మొత్తం 3 రిఫయినరీలకు రు. 50 నుండి 60 కోట్లరూపాయల ఖర్చవుతుంది. దీనిబట్టి ఇండియాలో విదేశీపెట్టుబడి ప్రభావాన్ని గ్రహించవచ్చును.

పరిశ్రమ నెలకొనిన తీరు

ఈ పరిశ్రమ ఇండియాలో ఏ విధముగా నెలకొల్పబడిందనేదే మంచికథ. 1920 లో అస్సాం ఆయిల్ కంపెనీ (బర్మా ఆయిల్ కంపెనీ ఉపాంగము) అస్సాం సూనెను శుద్ధిచేయడానికిగాను భారతదేశతొలి సూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పినది. ది గ్రోబుయి రిఫయినరీ అనబడే ఈపరిశ్రమవలన దేశ అవసరాలలో 7 శాతి పెట్రోలుమాత్రమే లభించెడిది. అయినా ఆకాలంలో ఇండియా అవసరాలు ఇరాక్‌లోని అబడన్ రిఫయినరీచే చేకూర్చబడినవి. ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరము భారతదేశంలో రిఫయినరీలను నెలకొల్పాలనే ప్రణాళికలు ఆయిల్ కంపెనీలచే దత్యాపు చేయబడినవి. అబడన్ ఫ్యాక్టరీ నష్టాలకు గురిఅయినది కూడ. దీనిలో సూనె శుద్ధి కర్మాగారాలు, పెట్రోలు యంత్రాగారాలను ఇండియాలో స్థాపించడానికి ప్రయత్నాలు జరిగినవి. దామోదర్ లోయతుండి 17 లక్షలటన్నుల బొగ్గుఉపయోగించి 150 వేల టన్నుల పెట్రోలును తయారు చేసే యంత్రాగారాన్ని స్థాపించడానికి రెండు విదేశీ సంస్థలు పథకాలు వేశాయి.

తరువాత భారతప్రభుత్వ ఆహ్వానముతో సూనెకంపెనీలు నియమించిన సాంకేతికసంఘం 1948 లో 3 మాసాల పరిశీలన జరిపింది. ఈసంఘంలో షెల్ ప్రతినిధిగా బర్మాషెల్ రిఫయినరీలిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.జె. తోర్ ఉన్నారు. 1949 లో ఒకవిస్తృత నివేదికను సమర్పిస్తూ ఈ రిఫయినరీల స్థాపనకు బొంబాయి, విశాఖపట్నం (ఆంధ్ర) చక్కనిప్రదేశాలని సూచించబడింది.

ఈలోగా అబడన్ రిఫయినరీ 1951 జూన్‌లో మూసివేయబడింది. దీనితో భారతప్రభుత్వం తొందరపడి బర్మాషెల్ గ్రూప్ మరియు స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీతో రెండు ఆధునిక రిఫయినరీలను నెలకొల్పడానికి 1951 డిసెంబరులో భారతప్రభుత్వం నిర్ణయించింది.

బర్మాషెల్ ఈదృష్ట్యాబొంబాయిలో ఒకఆధునిక సూనెశుద్ధికర్మాగారాన్ని నెలకొల్పడానికి ఆమోదం తెలిపింది. చక్కనిహార్బరు, సూనెదిగుమతిపర్యాప్తులు దేశానికి రవాణా ఏర్పాట్లు కలిగిఉన్న బొంబాయి ఈ రిఫయినరీకి తగినస్థలంగా ఎన్నుకోబడింది. 1951 డిశంబరు 15 వ తేదీన భారతప్రభుత్వం, బర్మాషెల్ గ్రూప్ కంపెనీలమధ్య ఒడంబడికపై సంతకాలుంచబడినవి.

స్థాపనం

ఇట్టి పెద్దయంత్రాగారాలమయంచి ప్లానింగ్‌వభగం తీండాలి. 1952 అంతటా దీనికై కృషి జరిగింది. సర్వే అనంతరం బర్మాషెల్‌రిఫయినరీల లిమిటెడ్ వారు 1953 ప్రారంభంలో ట్రాంబే ద్వీపకల్పంలో తమ రిఫయినరీని నిర్మించడం ప్రారంభించారు. సుమారు 450 ఎకరాలభూమి దీనికి వినియోగించబడినది. 1954 సంవత్సరాంతానికి ప్రధాన యంత్రాగారపు నిర్మాణం పూర్తయినది. ప్రధానయంత్రాగారంలోక్యూడ్ డిస్టిలేషన్ యూనిట్, కేటలిటిక్ క్రేకర్, బిట్‌మన్‌ప్లేంట్ మున్నగునవి ఉన్నవి. 1955 జనవరి 31 కి రిఫయినరీ పని ప్రారంభమయింది. ఫిబ్రవరి 15 మార్కెట్‌లోనికి రిఫయినరీ పెట్రోలు ఇప్పుడు థర్మల్ ఎలక్ట్రిక్ సరఫరా మున్నగునవి నిర్మాణంలోఉన్నవి.

రు. 9.75 కోట్లతో బ్రిటన్ ద్వీపములో నిర్మించిన మెరిన్‌ఆయిల్ థర్మల్ 30 వేల టన్నుల క్రూడ్ ఆయిలును పట్టిఉంచును- సంవత్సరానికి 150,000 టన్నుల బిట్‌మెన్‌ను తయారుచేసే దేశంలోని ఏకైక రిఫయినరీ కావడం బర్మాషెల్ ప్రత్యేకత.

పనివారలకు శిక్షణ

సుమారు 48 మంది భారతీయులు బ్రిటన్, హాలెండ్‌లలోని వివిధరకాల రిఫయినరీ విభాగాలపై ట్రాంబేలోనే శిక్షణను పొందుతున్నారు. ఐరోపాలో కూడ కొందరికి ప్రత్యేకశిక్షణ కరవడానికి యేర్పాట్లుకూడా జరిగినవి.

యంత్రాగారాలుగాక ఒక కేంటీన్ ఒక వైద్యకేంద్రం లేబొరేటరీ కూడ ట్రాంబేలో యేర్పాటు చేయబడినవి. ఇవిగాక కార్మికులకు మూడు గదుల క్వార్టర్లు నిర్మించబడినవి. రిఫయినరీలోని 500 మంది కార్మికులకు పనిచేసే యీ క్వార్టర్లను 1954 జనవరి లో ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేశారు. రిఫయినరీ కార్మికగృహవసతికి రు. 40 లక్షలు యేర్పాటుచేసింది.

బహుళ ప్రయోజనాలు

నాగరిక ప్రపంచానికి ఈ పెట్రోలియం వలన అనేక ప్రయోజనాలు చేకూరుతున్నవి. దిగ్బోయి, స్టాన్‌వాక్, కేల్టెక్స్ రిఫయినరీలతో పాటు బర్మాషెల్ రిఫయినరీ భారతదేశములోని పెట్రోలు, బొగ్గు అవసరాలను ఎన్నటికీ తీర్చగలదు.

బర్మాషెల్ రిఫయినరీ గ్రహించే క్రూడ్ ఆయిల్ సంవత్సరానికి 20 లక్షల టన్నులు. ఉత్పత్తి సంవత్సరానికి 15 కోట్ల 60 లక్షల గ్యాలన్ల మోటార్ స్పిరిట్ 720 లక్షల గ్యాలన్‌ల కిరసనాయిలు, 3,70,00,000 గ్యాలన్‌ల హై స్పీడ్ డీసల్ ఆయిల్, 330 లక్షల గ్యాలన్‌ల వైట్‌స్పీడ్ డీసల్ ఆయిల్, 16 కోట్ల గ్యాలన్‌ల ఫర్నేస్ ఆయిల్, 150 వేల టన్నుల బిట్‌మన్. మొత్తం ఖరీదు రు. 30 కోట్లు.

20 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ పై బాజీనన్నిటినీ ఉత్పత్తిచేయునట్లు నిర్మాణకాలంలో 14 వందలమంది పనివారలు ఉన్నారు. ఉద్యోగాలకు 40 వేల మంది దరఖాస్తులు పెట్టియున్నారు.

తుంగభద్ర ప్రాంత భూములు

కర్షకులకు మల్లప్ప కొల్లూరు విజ్ఞప్తి

రాయచూరు, మార్చి 17

ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ మల్లప్ప కొల్లూరు 14వ తేదీన మస్కి తాలూకా హెబ్బల్కట్టి గ్రామంలో వ్యవసాయదారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ తుంగభద్రా ప్రాజెక్టును పూర్తిచేయడంవలన లభ్యమైన భూములనుండి ప్రయోజనాలు పొందాలని కర్షకులకు విజ్ఞప్తి చేశారు ఈ అవకాశాన్ని వారు జారవిడిస్తే ఈ తప్పిదానికి విచారించవలసి వస్తుంది. తరిసేద్యం చేయవలసి రావడానికి ఆందోళన పడరాదు ఇతర ప్రాంతాలకు చెందిన అనేకమంది ప్రజలు ఈ భూముల్ని పొందాలనుకొంటున్నారు. ఇతర రాష్ట్రాలవారిని దిగుమతి చేసుకొనే వ్యవసాయశాఖ విధానం తుంగభద్రా ప్రాజెక్టు ఆనకట్ట నిర్మాణాశయానికే భంగం కలిగించినదని ఆయన అన్నారు. వ్యవసాయశాఖ కర్షకులకు తరిసేద్యంవలన కలిగే ప్రయోజనాలను ప్రచారం చేయాలన్నారు.

కాంగ్రెసువంటి ప్రభుత్వ కృషిని కూడ ఆయన పేర్కొన్నారు.

1000 మంది హాజరైన ఈ సమావేశం ధరలు పడిపోవడంవల్ల తమ తీవ్ర ఆందోళనను వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేసింది. ఇతర వస్తువులధరలుకూడ అదే విధంగా తగ్గితేనేగాని కర్షకులు కోలుకొనలేరని ఈ పరిస్థితిలోని కర్షకుడిని రక్షించడానికి అధికారులు పూనుకోవాలని అన్నారు.

మరో తీర్మానంలో సోషలిస్టువ్యవస్థ సమాజ నిర్మాణానికి ఆవడి మహాసభలో కాంగ్రెసుచేసిన తీర్మానాన్ని ప్రస్తావించి ఈ ఆదర్శాలు పూర్తిగా ఆచరణలో పెట్టబడాలని పేర్కొన్నది. ప్రయోగాత్మకంగా దీనినిప్రదర్శించడానికి కాంగ్రెసువంటివారు పూనుకోవాలి.

వాడిమండి గదక్ కు రైల్వే లైనును వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేయబడింది.

చేనేత అభివృద్ధికి సమగ్ర పథకం

పశ్చిమబెంగాల్ ప్రభుత్వంచే ఆమలు

కలకత్తా, మార్చి 17

సహకార ప్రాతిపదికపై చేనేతపరిశ్రమను అభివృద్ధికి రు. 2239 వేల వ్యయముతో కూడుకొన్న సమగ్రమయినపథకాన్ని పశ్చిమబెంగాల్ ప్రభుత్వము అమలుపరుస్తున్నది. ఈస్కీము క్రింద 90 చేనేతసహకారసంస్థలుఏర్పరచబడవలెగ. వీనిలో 8 వేలమందిచేనేతకార్మికులకు సభ్యత్వంఉండగలదు. సహకార ప్రాతిపదికపై 100 విక్రయ కేంద్రాలు ఏర్పరచబడుతవి. రాష్ట్రమంతటాకొన్ని అద్దకంకేంద్రాలు, గూడా ఏర్పరచబడుతవి- మగ్గాల ఆధునికపద్ధతిలోనికి మార్చుకొనుటకు సాంకేతిక సహాయం క్రింద రు- 6 లక్షలు మంజూరీ చేయబడినవి.

[యు- పి- ఐ]

కమ్యూనిజం నిరోధన

భారత, బర్మా ప్రధానుల అభిప్రాయాలు

న్యూయార్కు, మార్చి 17

విదేశములో నైన కమ్యూనిజమ్ వ్యాప్తిని నిరోధించుటకు అభివృద్ధి ప్రణాళికల ద్వారా ఆంతరంగిక అభివృద్ధిని సాధించడమే ఉత్తమమయిన మార్గమని బర్మా భారతదేశాల ప్రధానులు అంగీకరించారు

బర్మాప్రధానియును భారతప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంగళవారం రాత్రి పాపులర్ టెలివిజన్ ప్రోగ్రాం ద్వారా కమ్యూనిజం నిరోధాన్ని గూర్చి అమెరికన్‌లకు తమ అభిప్రాయాల తెలియజేశారు. ఎడ్వర్డ్ ఆర్. మారో ఇటీవల బర్మా భారతదేశములకు వచ్చినప్పుడు ఈ ఇద్దరు ప్రధానుల ఇంటర్వ్యూ చేసి వీరి భాషణను ఫిలింతీశారు. ఇదే టెలివిజన్ ద్వారా ప్రదర్శింపబడినది.

బర్మాలో కమ్యూనిస్టుపార్టీపై నిషేధంకలదు. బర్మాప్రధానియనుకమ్యూనిజం వ్యాప్తిని నిరోధించుటకు అది మేని ఆధారంగా అభివృద్ధి పొందగలదో ఆ మూడు అనగా అజ్ఞానము దారిద్ర్యం వ్యాధుల నిర్మూలించాలని తెలిపారు.

నెహ్రూ కమ్యూనిజం నిరోధానికి తాము ఈవరకు చెల్లించిన అభిప్రాయాలనే పునరుద్ఘాటించారు. భారతీయ కమ్యూనిస్టులు విదేశాలలోనికము ఆధిపతుల చెప్పుచేతలలోను ప్రాబల్యంలోను ఉన్నారని ప్రజలు విశ్వసిస్తున్నారని అందువలన భారతదేశంలో కమ్యూనిజం అభివృద్ధిచెందలేదని వీరు పేర్కొన్నారు.

కమ్యూనిస్టు దేశాలు భారతదేశంపై దాడిచేస్తాయని భారతదేశం తలచుటలేదు. ఇండియాకు ప్రస్తుతం ఇట్టి ప్రమాదంలేదని నెహ్రూ తమ విశ్వాసాన్ని వెల్లడించారు. ఒక రాజ్యం మరొకరాజ్యాన్ని పొరుగు రాజ్యాలవంచాచి భయపడే అవకాశాలను తగ్గించుటకు భారతదేశం శాంతి మండలాన్ని సృష్టిస్తున్నదని భారతదేశపు ఈ కృషి ప్రపంచ శాంతి పరిపోషణకు యెక్కువగా తోడ్పడగలదని వీరు అభిప్రాయపడినారు.

నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు. "అసియాయొక్క ఇతర స్వతంత్ర దేశాలవలెనే భారతదేశం గూడా ఆంతరంగిక రాజకీయస్వాతంత్ర్యాన్ని పరిపోషించుకొంటూ ఆర్థిక అభివృద్ధిని సాధించవలసి ఉన్నది. పొరుగు రాజ్యాలు భారతదేశానికి తమ సహాయాన్ని చేస్తూనేఉన్నవి.

విదేశ సహాయంపై ఏ దేశమయినా ఎక్కువకాలం ఆధారపడి ఉండుటకు తగదు. తన కాళ్ళపై నిలబడుటయే తగును.

(యూ-పి-ఐ)

రేడియో

హైద్రాబాద్

శనివారం, మార్చి 19

411.0మీటర్లు (730 కిలోహెర్జ్)

ఉ॥6-50 *సుప్రభాత్ (రి)6- 55 కార్యక్రమ సమీక్ష 7-00 తెలుగున వార్తలు 7-15 బాలసుబ్రహ్మణ్యభాగవతార్ 7-45 ఎమ్. ప్రకాశ్ భజన్ 8-00 ఆంగ్లమునవార్తలు 8-15హిం. వార్తలు 8-30 ఫాతిమా సుల్తానా ఘజల్ 8-45 ఎమ్. ప్రకాశ్. గీత్ 9-00 *ప్రసార సమాప్తి.

మ॥ 12-30 *మిశ్ర సంగీత్ (రి) 12-50 మ. వార్తలు 1-00 బాలసు బ్రహ్మణ్యభాగవతార్ 1-30వాద్యసంగీతం (రి) 1-50 తె వా. 2-00 *ప్రసార సమాప్తి.

సా॥ 5-30 *గీతావళి. ఉపదష్ట కృష్ణమూర్తి 5.45 డి.కె పట్టమ్మాళ్ (రి) 6-00 కన్నడమున కార్యక్రమము 6-30 దేశభక్తి గీతాలు (రి 6.40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ జానపద గీతాలు ఉపదష్టకృష్ణమూర్తి 7-00 తె వా. 7-15 గ్రామసీమ, నేటి హుయిద్రాబాద్. పారిశ్రామిక పురోగతి ప్రసంగము, వ్యవసాయదారుల నుండిలేఖ 7-45 కన్నడమునవార్తలు, 8-00 పుస్తకసమీక్ష తె. కేసరి 8-15 ఎమ్. ప్రకాశ్. గీత్ 8-30 ఫాతిమా సుల్తానా: గీత్, ఘజల్ 8-45 రసూలన్‌బాయ్: తుమ్రీ (రి) 9-00 ఆం. వా. 9-15 డి.వా. 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి (రిలే) శాస్త్రీయ సంగీతము, డి .వి పలూస్కర్ 11-00 ప్రసార సమాప్తి.

గ్రామవార్తలు

నెహ్రూజీకి శుభాకాంక్షలు

అచ్చంపేట, మార్చి 15

భారత ప్రధానామాత్యులు శ్రీజవహర్‌లాల్ నెహ్రూగారికి కలగబోయెడి కండముక్పజీలో తప్పివారు సురక్షితముగా నుండగలిగి నందుకు కలిగిన ఆనందాతిరేకముతో వారికి శుభాకాంక్షలను తెలియపరచుటకును, మరియు వారిని సురక్షితముగానుంచి భారతదేశ ఏకైక నాయకుని భారత ప్రజానీకమునకు దక్కించిన ఆపరాత్పరునికి తమ కృతజ్ఞతలను సమర్పించుకొనుటకును అచ్చంపేట తాలూకా మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయబృందము మరియు విద్యార్థులు 14-3-55 తేది మధ్యాహ్నము 12 గంటలకు ప్రధానోపాధ్యాయులు శ్రీ శంకరప్పగారి అధ్యక్షతలో సమావేశమైరి.

ప్రపంచమంతయు రెండు కూటములుగా నిడిపోయి ఒక దానినొకటి డికొని సర్వనాశన మొనర్చజూచుచున్న నేటి సమయములో శాంతిదూతయైవిశ్వ సంధాతయై ప్రపంచానికే ఒక నూతన మార్గమునుచూపి సమైక్యతను సాధింపుచున్న ప్రజాహృదయ పట్టాభిషిక్తులగు నెహ్రూగారికి ఈ కండము గడచిపోవడము యావత్ప్రపంచమునకు సంతోషదాయకమను విషయమును గురించి శ్రీయుతులు పర్వత రాజగుప్త, సుదర్శనరావుమరియుగ్రేదానోపాధ్యాయులు ఉపన్యసించిరి. తదుపరి సమావేశస్థులు లేచి వారిఆయురారోగ్యాభివృద్ధికై భగవంతుని ప్రార్థించి ఈ పార్టీల వైపునవారికి శుభాకాంక్షల సందేశము తీర్మానించి సభ ముగించిరి.

పంచాయత్ కమిటీల ఎన్నికలు

మహబూబాబాద్, మార్చి 17

కొర్వి, రాజోలు, చలపాలగ్రామాలలో పంచాయతీ కమిటీల ఎన్నికలు ప్రారంభమైనవి. మార్చి 19 వరకు ఈ ఎన్నికలు పూర్తికాగలవు.

(ఎ-ఎస్-ఎస్)

స్వామిజీ భూమి పంపకపు పర్యటన

కొవ్వల్, మార్చి 17

ప్రదేశ్ కాంగ్రెస్ మాజీఅధ్యక్షులు స్వామీ రామానందతీర్థ, ఎం. పి. మార్చి 12వ తేదీన శ్రీ జె. కె. ప్రాణేశాచారి, ఎం. ఎల్. ఏ ప్రభృతులతో యిక్కడికి వచ్చారు.

స్వామీజీకి ఘనస్వాగతం యివ్వబడింది. కొవ్వల్ మరియు యెల్బర్గా తాలూకా కాంగ్రెసు కమిటీలు వివిధ యితర సంస్థల అధ్యక్షులు ఆయనకు పూలమాలలు వేసి రైల్వేస్టేషన్‌నుండి స్థానిక డాక్‌బంగ్లాకు ఊరేగింపుతో తీసుకొని వెళ్ళారు.

సాయంత్రం స్వామీజీ యన్నికన్ గ్రామానికి వెళ్ళగా గ్రామస్థులు ఉత్సాహంతో ఆహ్వానించిరి. భూములు లేని హరిజనులకు భూదానపు భూములిచ్చి పంచిపెట్టిన తరువాత ఆయన ఇరకల్లుగడకు వెళ్ళి అక్కడకూడా భూములు పంచి పెట్టారు.

తిరిగి కొప్పర్‌కు వచ్చి ఓజనహల్లికి వెళ్ళి భూముల్ని పంచిపెట్టారు. తరువాత గింగేరద్వారా గోవిందవాల్‌కు వెళ్ళారు. ఈఅన్నిప్రదేశాలలోను భూముల్ని పంచిపెడుతూ ఆయన సభలలో ప్రసంగించారు-

మార్చి 14వ తేదీన స్వామీజీ హంపి వెళ్ళి అక్కడనుండి భూముల పంపకానికి సంగిహాల్‌కు వెళ్ళారు.

నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయ సహకార సంఘం

నిజామాబాద్, మార్చి 17

మార్చి 12వ తేదీన నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయ సహకారసంఘసర్వసభ్య సమావేశం జరిగినది. వర్తమాన సంవత్సరానికి ఈసంఘ అధ్యక్షునిగా స్కూల్స్ ఇనస్పెక్టర్ ఎన్నికోబడాడు.

మిగతా కార్యవర్గం రాజచంద్ర సింగ్ ఉపాధ్యక్షులు, దాజీరావు ప్రధాన కార్యదర్శి, జహీరొద్దీన్ సహాయ కార్యదర్శి కోశాధికారి గంగారామ్.

(ఎ-ఎస్-ఎస్)

శంకరంపేట గ్రామపంచాయతి ఎన్నికలు

శంకరంపేట, మార్చి 17

ది 16-3-55 తేదీన శంకరంపేట గ్రామపంచాయతి ఎన్నికలుజరిగినవి. కాంగ్రెస్ పక్షమునకు ప్రజాసోషలిస్టు వారిపక్షాన 7 స్థానములకు పోటీజరిగినది. 6 స్థానములు కాంగ్రెసునకు 1 స్థానము ప్రజాసోషలిస్టువారికి లభించినది. 2 స్థానములు పోటీలేండాకు కాంగ్రెసునకు లభించినవి.

ఫలితాలవివరము.- 1 ఎ నియోజకవర్గము. 1 గాండ్లబుచ్చయ్య (కాం) 122 ఓట్లు 2 ఫీరుసింగ్, (ప్ర.సో) 53 2 బి. నియోజకవర్గము 1 గుజ్జరి హనుమయ్య(కాం.) 125 ఓట్లు.2. పడాల రాములు (ప్ర.సో.) 63 3.సి, నియోజకవర్గము. 1 కోయిలకొండ శంకరయ్య [కాం.]104 ఓట్లు, 2. కృష్ణమూచారి [ప్ర సో.]63. ఓట్లు4 డి. నియోజకవర్గము.1 ఫత్తేఖాన్ [కాం]125 ఓట్లు,2. యల్లగౌడు(ప్ర. సో)49ఓట్లు.5యిఖ. నియోజకవర్గము. 1చందుబట్టలక్ష్మయ్య [కాం] 108 2 ఆగమయ్య [ప్ర.సో.] 58,6. జి.నియోజకవర్గము. 1 చందుబట్ట మల్లయ్య [ప్ర.సో.]117 ఓట్లు 2- చందుబట్ల కిష్టయ్య [కాం] 101 7- హెచ్ నియోజకవర్గము. 1 నందయ్యగారి నారాయణ[కాం]115, ఓట్లు 2-వెంకటేశం[ప్ర. సో.]34ఓట్లు ఐ. నియోజక వర్గముల కాంగ్రెసుఅభ్యర్థులు దాదాగారి సంగయ్య అహమద్ మొహియుద్దీన్ గారలు పోటీలేకుండ ఎన్నుకోబడినారు.

మహబూబాబాద్ వార్తలు

మహబూబాబాద్, మార్చి 17

స్థానిక ప్రభుత్వానుమతిలో అదనపు మేల్ వార్డునిర్మాణం 7 వేలఖర్చుతో ప్రారంభింపబడింది- దీనికి శ్రీ రావుల రంగారెడ్డిగారు (కూడూరుదేశముఖ్) 4 వేలు విరాళమిచ్చారు- వీరికి ప్రతియేటా కోతలతరువాత వేలకుమూడు పుట్లధాన్యము, విత్తము, నగదుకూడా పంచేఅలవాటు ఉంది-

మార్చి 15వ తేదిరాత్రి రెండు తడికలఇళ్ళు పరశురాముపీరి అయ్యాయి- కొన్నిఐస్తాలధాన్యం 600 రూపాయలవిలువగల ఆస్తినష్టమైంది-

వరంగల్ కలెక్టరు కృష్ణస్వామి అయ్యంగార్ స్థానీనియమింపబడినవారు వచ్చేవరకు మహబూబాబాద్ డివిజన్ డిప్యూటీ కలెక్టరు అక్కడికార్యక్రమాల నిర్వహణకుగాను వరంగల్ వెళ్ళారు-

ఏప్రిల్ 1 నుండిమహబూబాబాద్ పోలీసులు వరంగల్ డి-ఎస్-పి- ఆధీనంలోకి వస్తారు- డి-ఎస్-పి- కార్యాలయం నర్సంపేటకు మారగలదు- ఇంతవరకూ పోలీసు వ్యవహారాల్లో మహబూబాబాద్ ఖమ్మంజిల్లాలో ఉంది-

యోగవిద్యా ప్రదర్శనములు

హుయిద్రాబాదు, మార్చి 17

యోగానన ప్రవీణ విశుదాంకితులు శ్రీ నల్లగొండ రాజచంద్ర రావుగారిచే 84 యోగాసనములు, సూర్యనమస్కారములు పలురకములయిన శరీర వ్యాయామములు 18వ తేదీ శుక్రవారము ఉదయము 10-30 గంటలకు మున్తయిదుపుర ప్రభుత్వ మిడిల్ స్కూలులోను 9వ తేదీ శనివారము ఉదయము 10-30 గంటలకు ఖాళీఖామాన్ ప్రభుత్వపు మిడిల్ స్కూలులోనూ 20వ తేదీ ఆదివారము సాయంత్రము 4 గంటలకు పర్వతాపగర్జీ కోఠీలోను ప్రదర్శించబడును. 17వ తేదీ గురువారము చౌక్ హైస్కూల్‌లోను 16వ తేదీ బుధవారం ఉరుదుషరీఫ్ మిడిల్‌స్కూలు లోను 15వ తేది మంగళవారము సిటీమిడిల్ స్కూలులోను వీరు ప్రదర్శనములు ఇచ్చిరి.

బోటు మునిగి నలుగురి మరణం

అహ్మదాబాద్, మార్చి 17

బోటులో తిరుగుతున్న నలుగురు బాలురు సరోవరంనాడు ఒకచెరువులో మునిగిపోయారు. వారిని రక్షించడానికి అందుబాటిగిన ఒకవ్యక్తి కూడా మరణించాడు.

ఈ మస్గురు ఆచోటులో చెరువులో తిరుగుచుండగా అది మునిగి అందరినీ నీటిలో ముంచినది. అందొకడు ఒడ్డుకు యీదుకొని రాగా మిగతవులు మునిగిపోయారు, ఒడ్డున గ్రామంలో ఒకవ్యక్తి అదిచూసి నీటిలోకి వారిని రక్షించబోయి తానుకూడా మునిగిపోయాడు. (యు. పి. ఐ)

మీరు నిరీక్షిస్తున్న
మంచి చోటు
చిక్కడ్‌పల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయము ఎదుట A-18-1-384 నెంబరుగల జర్మన్ డిజైన్ బిల్డింగు, పల్లె లైటు, మున్నగు సౌకర్యము గలది. మంచికిరాయ రాగలదు. 1955 మార్చి 20 వ తేది ఆదివారము ఉ॥ 9 గం॥ కబ్జాయుక్తం పూర్తి సేబారా వేలం వేయబడును.
ప్రభాత్ ల్యాండ్ & ప్రాపర్టీ ఆక్షనర్స్
[రిజిష్టర్డు] గవర్నమెంటు అండ్ పబ్లిక్
పత్తర్‌గట్టి, హైద్రాబాదు.

నేడే గొప్ప విడుదల.
మహత్తర సంగీతము అద్భుత నృత్యములతోకూడిన చిత్రం
మ్యూజికల్ పిక్చర్స్
'యాస్‌మిన్'
తారలు. వైజయంతిమాల, సురేష్, జయంత్, మారుతి.
దర్శకత్వము. ఎ.ఆర్.కార్దార్, సంగీతము. సి.రామచంద్ర
ఒకే పర్యాయము.
అశోక్ అండ్ కమల్
హుయిద్రాబాదు. హుయిదరాబాదు.
CIMA రాజశ్రీ రిలీజ్.

నేటి రాత్రి 5 వ మహత్తర వారం నేటి రాత్రి
జీవితములో అనేకఘట్టములు .....
అనేక క్యారెక్టర్లు .. ..
వాటియొక్క సుఖాంతర కలియకచే ఒక గొప్ప ఫిలిం తయారవును.
అశోక్‌కుమార్ ప్రొడక్షన్సు వారి
"సమాజ్" (హిందీ)
తారాగణం: అశోక్‌కుమార్, ఉషాకిరణ్, అనూప్‌కుమార్.
జమ్‌బుడ్ హుయిద్రాబాదు. మనోహర్ సికింద్రాబాదు.
Trupix) మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.

నేడే బ్రహ్మాండమైన విడుదల.
రోహిణి వారి
సాయంత్రము 2-30 గం॥ లకు
'ప్రతిజ్ఞ'
తారాగణం:- సావిత్రి) గిరిజ, మధుబాల, రాజమాల.
చిత్ర టాకీస్
సికింద్రాబాదు.
పూర్ణ పిక్చర్స్ విడుదల.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.